తీన్మార్
తెలుగు దినపత్రిక

# రాష్ట్రాలు.. సరిహద్దు రాజకీయం

కర్నాటక- మహా రాష్ట్ర మధ్య సరిహద్దు వివాదం రోజు రోజుకీ తీవ్రమవుతోంది. ఈ వివాదంలో ఎవరూ తక్కు వ కాదన్నట్టు రెండు రాష్ట్రాలు అసెంబ్లి%ం%ల్లో తీర్మానాలు చేస్తున్నాయి. ఈ రెండు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న బీజేపీ కేంద్ర నాయకత్వానికి ఇది పెద్ద తలనొప్పిలా తయారైంది. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఇరు రాష్ట్రా ల సీఎంలకు నచ్చజెప్పేందుకు చేసిన ప్రయత్నం ఫలించ లేదు. కర్నాటక అసెంబ్లి%ం%కి త్వరలో ఎన్నికలు జరగనున్న దృష్ట్యా సరిహద్దు వివాదాన్ని ఎన్నికల ప్రయోజనం కోసం ఉపయోగించుకోవాలని కర్నాటక అనుకుంటోంది. మహారాష్ట్ర అసెంబ్లి%ం% తీర్మానంలో బెల్గామ్, బీదర్, కార్వార్, నిప్పాణిలతో సహా మరాటీ మాట్లాడే ప్రజలున్న గ్రామాలన్నీ మహారాష్ట్రకే చెందుతాయని రాష్ట్రప్రభు త్వం స్పష్టం చేసింది. మహారాష్ట్రలో ఏక్‌నాథ్ షిండే నేతృ త్వంలోని చీలిక వర్గం, బీజేపీ కలసి సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్నాయి. ఈ విషయంలో ఏమాత్రం మెత్తబ డినా సహించేది లేదని షిండేని బీజేపీ హెచ్చరించింది. అలాగే, కర్నాటకలో బసవరాజ్ బొమ్మయ్ నేతృత్వం లోని బీజేపీ ప్రభుత్వం వచ్చే ఏడాది అసెంబ్లి%ం% ఎన్నికలను ఎదుర్కోనుంది. బసవరాజ్‌కి బలం లేదు. ఆయన పూర్తిగా తన గురువు, మాజీ ముఖ్యమంత్రి బీఎస్ యడి యూరప్పపై ఆధారపడి ఉన్నారు. తనను బలవంతంగా దింపేసి బసవరాజ్‌ని గ ద్దెనెక్కించినందుకు యడియూ రప్ప ఆగ్రహంతో రగిలిపోతున్నారు. ఈ తరుణంలో ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు ఒత్తిళ్లతో సతమతమవు తున్నారు. మహారాష్ట్రలో శివసేన అధికారాన్ని కోల్పోవ డంతో బీజేపీపై పగ తీర్చుకోవడానికి ఈ సమస్యను ఒక అస్త్రంగా ఉ పయోగించుకోవాలనుకుంటోంది. శివసేన పార్టీ భాషా సంస్కృతుల పునాదులపై ఏర్పడింది. అక్కడ మరాటీకి అన్యాయం జరిగితే శివసేన ఉద్యమం ప్రారం భిస్తుంది. ఇప్పటికే ఏక్‌నాథ్ వర్గానికీ బీజేపీకీ మధ్య భాషా, సంస్కృతుల విషయమై కలహాలు చెలరేగుతోంది. షిండే వర్గం బీజేపీ ఒత్తిడికి లొంగి భాషాసంస్కృతుల విషయంలో రాజీ పడుతోందని శివసేన అధ్యక్షుడు ఉద్ధ వ్ థాకరే పలుసార్లు ఆరోపించారు. తాను ముఖ్యమం త్రిగా ఉన్నప్పుడు కూడా బీజేపీ ఈ విషయమై తనపై ఎన్నోసార్లు ఒత్తిడి తెచ్చిందని ఆయన ఆరోపించారు. బెల్గామ్ సరిహద్దు గ్రామాల విషయంలో శివసేన, గతం లో కాంగ్రెస్, నేషనలిస్టు కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) ఆనాటి యూపీఏ హయాంలోనూ, అంతకుముందు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనూ కేంద్రంపై ఒత్తిడి తె చ్చేవి. ఈ ప్రాంతాల మధ్య రగడ ఇందిరాగాంధీ ప్రధానిగా ఉన్న ప్పటి నుంచి కొనసాగుతున్నాయి. అయితే, బెల్గామ్‌కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు శంకరానంద వం టి వారికి నచ్చజెప్పి ఇందిరాగాంధీ వివాదం పెరగకుం డా చేశారు. అసలు ఈ ప్రాంతాలన్నింటినీ కలిపి ఉత్తర కర్నాటక ప్రాంతాన్ని ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేయాల ని అప్పట్లో ఉద్యమాలు నడిచాయి. రాష్ట్రాల పునర్వ్యవ స్థీకరణ సమయంలో నైజాంలోని మరాటీ మాట్లాడే వారిని మహారాష్ట్రలోనూ, కన్నడం మాట్లాడే వారిని కర్నాటకలోనూ కలిపారు. అలా కలపడంలో మరాటీ భాష గ్రామాలు కొన్ని కర్నాటకలో చేరాయన్నది మహ రాష్ట్రీయుల వాదన. మాజీ ముఖ్యమంత్రి, శివసేన అధ్య క్షుడు ఉద్ధవ్ థాకరే, ఏక్‌నాథ్ షిండేపై ప్రతీకారం తీర్చు కోవడానికి ఇదే మంచి అవకాశంగా భావిస్తున్నారు. బెల్గాం మునిసిపల్ కార్పొరేషన్ మరాటీ ప్రాంతాలను మహారాష్ట్రలో కలిపేయాలని తీర్మానం చేసినందుకు కర్నాటక ప్రభుత్వం చర్య తీసుకుందనీ, అలాంటి ధైర్యం మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉందా అని ఉద్ధవ్ ఛాకరే షిండే ని సవాల్ చేశారు. మహారాష్ట్రలోనే కాకుండా గోవాలో కూడా మరాటీ ప్రాంతాలున్నాయనీ వాటిని కూడా మహారాష్ట్రలో కలపాలని అప్పట్లో తరచూ ఆందోళనలు జరుగుతూ ఉండేవి. ఇందుకోసమే గోవాలో మహారాష్ట్ర వాదీ గోమంతక్ పార్టీ ప్రత్యేకంగా ఏర్పడింది. అందువల్ల దేనిని కదిల్చినా ఇది పెద్ద వివాదామవుతుందని భావించి ఈ అన్ని ప్రాంతాల్లో తమ పార్టీయే అధికారంలో ఉండేది కనుక, పదవులిచ్చి వారిని సంతృప్తి పర్చేవారు. అప్పట్లో కూడా ఎన్నికల ముందే ఇలాంటి సరిహద్దు వివాదాలు తెరపైకి వచ్చేవి. బసవరాజ్ బొమ్మయ్‌ని గద్దె దింపడానికి కర్నాటకలో యెడియూరప్ప మాత్రమే కాకుండా మాజీ మంత్రి, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు ఈశ్వరప్ప తదిత రులు చాలా కాలంగా ప్రయత్నాలు చేస్తున్నారు. వీరంద రికీ మహారాష్ట్ర బీజేపీ నాయకులతో సంబంధాలున్నా యి. కన్నడం మాట్లాడే వారిని కర్నాటకలోనూ కలిపారు. అలా కలపడంలో మరాటీ భాష గ్రామాలు కొన్ని కర్నాటకలో చేరాయన్నది మహ రాష్ట్రీయుల వాదన. మాజీ ముఖ్యమంత్రి, శివసేన అధ్య క్షుడు ఉద్ధవ్ థాకరే, ఏక్‌నాథ్ షిండేపై ప్రతీకారం తీర్చు కోవడానికి ఇదే మంచి అవకాశంగా భావిస్తున్నారు. బెల్గాం మునిసిపల్ కార్పొరేషన్ మరాటీ ప్రాంతాలను మహారాష్ట్రలో కలిపేయాలని తీర్మానం చేసినందుకు కర్నాటక ప్రభుత్వం చర్య తీసుకుందనీ, అలాంటి ధైర్యం మహారాష్ట్ర ప్రభుత్వానికి ఉందా అని ఉద్ధవ్ ఛాకరే షిండే ని సవాల్ చేశారు. మహారాష్ట్రలోనే కాకుండా గోవాలో కూడా మరాటీ ప్రాంతాలున్నాయనీ వాటిని కూడా మహారాష్ట్రలో కలపాలని అప్పట్లో తరచూ ఆందోళనలు జరుగుతూ ఉండేవిబసవరాజ్ సర్కార్‌ని అస్థిర పర్చేందుకు బీజేపీలో ఒక వర్గం గట్టిగా పని చేస్తోంది. అయితే, యెడియూ రప్ప, ఈశ్వరప్ప తదితరులంతా లింగాయత్ సామాజిక వర్గానికి చెందినవారే.

# యాదవ సంఘం భవన నిర్మాణ పనులను శంఖుస్థాపన

- భూమి కేటాయించి, నిధులు మంజూరు
- ఎమ్మెల్యే చిరుమర్తి కి కృతజ్ఞతలు తెలిపిన యాదవ సోదరులు









భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట మండలం కేంద్రంలో అఖిల భారత యాదవ మహాసభ సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ను స్థలం కేటాయించి, భవనం నిర్మాణం కోసం వినతి పత్రం అందజేయగా, ఎమ్మెల్యే వెంటనే స్పందించి, మండల కేంద్రంలో స్థలం కేటాయించి, భవన నిర్మాణం కోసం రూ.15 లక్షల రూపాయల నిధులు కేటా యించారు. యాదవ సంఘ భవన నిర్మాణ పనులకు సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై ఈ పనులకి శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర గొర్రెలు మరియు మేకల అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ దూడిమెట్ల బాలరాజు యాదవ్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాతనే యాదవ సోదరులకు విడతల వారీగా గొర్రెల పంపిణీ చేయడం జరుగుతుంది, అంతకు ముందు ఉన్న ప్రభుత్వాలు యాదవులను పట్టించుకున్న నాథుడే కరువయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని చోట్ల యాదవుల కోసం స్థలాలు కేటాయించి, నిధులు మంజూరు చేసి భావనలు నిర్మాణం కోసం కృషి చేస్తుందని, నకిరేకల్ ఎమ్మెల్యే చోరువతో గొర్రెల పంపిణీ కోసం యూనిట్ల పెంపు కోసం కృషి చేస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ మీరు అడగగానే స్థలం కేటాయించి, నిధులు మంజూరు చేసి భవనం నిర్మాణం కోసం శంఖుస్థాపన కూడా చేశామని, పనులు చేసే క్రమం ఆలస్యం చేయకుండా వెంటనే చేపట్టి ,ఏదైనా నిధులు అవసరం ఉన్న కూడా తనకి తెలియజేస్తే మరికొన్ని నిధులు మంజూరు చేపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు చుక్కల సత్యం యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ అయోధ్య యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు ముక్కాముల దుర్గయ్య యాదవ్, యాదవ విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షులు ఆనంద్ యాదవ్, జిల్లా గౌరవ అధ్యక్షులు సింగనబోయిన మల్లేష్ యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ యువజన జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ముక్కెర్ల సతీష్ యాదవ్, రామన్నపేట మండల యాదవ అధ్యక్షులు తిరుగుడు మల్లికార్జున యాదవ్, కార్యదర్శి జంగిల్ నరసింహ యాదవ్, విద్యావంతుల వేదిక మండల అధ్యక్షులు గోగు వెంకటేశ్ యాదవ్, మండల కార్యదర్శి ఆనంద్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు స్వామి యాదవ్, వివిధ గ్రామాల నుండి యాదవ సంఘం సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సర్నెనిగూడెం కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన







రామన్నపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): మండలం లోని సర్నెనిగూడెం గ్రామంలో రూ.10 లక్షల రూపాయల నిధులతో కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులతో పాటు రూ. 10 లక్షల రూపాయలతో సీసి రోడ్డు, ఇతర పలు రకాల అభివృద్ధి పనులకు సోమవారం నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంఖుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం లో గ్రామాలు అభివృద్ధి జరిగిందని, గ్రామంలో సమస్యలు ఉన్న అన్ని పనులు పూర్తి చేశామని, ఎక్కడైనా చిన్న చిన్న ఏదైనా మిగిలి ఉ న్న విడతల వారీగా నిధులు మంజూరు చేసి, గ్రామాన్ని అభివృద్ధి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, జెడ్పీటీసీ పున్న లక్ష్మి జగన్మోహన్, సర్పంచ్ దర్నే రాణిమధు, ఎంపీటీసీ తిమ్మాపురం మహేందర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సింగల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బొక్క మాధవ రెడ్డి, ఎంపిడిఓ జి. జెలేందర్, తహశీల్దార్ లాల్ బహుదూర్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, వివిధ గ్రామాల సర్పంచ్ లు, వివిధ గ్రామాల ఎంపీటీసీ లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మీడియాపై నిర్బంధం ప్రజాస్వామ్యానికే పెనుముప్పు

**- టీయూడబ్ల్యూజే ఐజేయు జిల్లా అధ్యక్షులు మధు గౌడ్**




వనపర్తి టౌన్, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): మీడియా నిర్బంధం, అణచివేత భారతదేశ ప్రజాస్వామ్యానికే పెనుముప్పని టి యుడబ్ల్యూ జే( ఐజే యూ) జిల్లా అధ్యక్షులు గుండ్రాతి మధు గౌడ్ హెచ్చరించారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు వనపర్తి రాజీవ్ చౌక్ లో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జర్నలిస్టులు ధర్నా శాంతియుత నిరసన చేపట్టారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి. మాధవరావు అధ్యక్షతన వహించాగా మధుగౌడు మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలో మీడియాను రక్షించుకోవలసిన అవసరం ఉందన్నారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వం మీడియా రక్షణ చట్టాన్ని తేవాలని, కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వంలోని లోపాలను ఎత్తి చూపిన మీడియాను అణచివేస్తున్నారని కొందరు జర్నలిస్టులం హత్యకు గురి కాగా, మాఫియాబెదిరింపులు, దాడులు, అరెస్టులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మాఫియా, అక్రమార్కులపై రాస్తే జర్నలిస్టులు దాడులు, ప్రాణ ప్రమాదాలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటు పాలకులు, అటు మాఫియా, అక్రమార్కుల మధ్య మీడియా పాత్ర ప్రమాదంలో పడిందని, మీడియా రక్షణ చట్టం తేవాలని, కమిషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంలో మీడియా విస్ఫోటనం నేపథ్యంలో మీడియాను రక్షించుకోవాల్సిన కర్తవ్యం ప్రతి పౌరుడు తీసుకోవాలన్నారు. మీడియా, జర్నలిస్టులకు పాలకులు, ప్రజలు అండగా నిలవాల్సిన అవసరం ఉ ందన్నారు. సమాజంలో మీడియాకు రక్షణ కరవైతే వాస్తవాలు ఎలా బయటకు వస్తాయని ప్రశ్నించారు. వాస్తవాలు బయటకు రాకపోతే సమాజం ఎంతో నష్టపోతుందని పేర్కొన్నారు. ఉద్యోగ భద్రత లేదని, సేవా భావంతో సమాజం ప్రజల కోసం శ్రమిస్తున్న జర్నలిస్టుల సంక్షేమం అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఇళ్ల స్థలాలు, ఇండ్లు, విద్య, ఆరోగ్యం, ఉద్యోగ భద్రత, విధుల్లో రక్షణ కల్పించాలన్నారు. 2021లో కరోనా నుంచి జర్నలిస్టులకు 50 శాతం రైతు పై రైల్వే పాసులను ఇవ్వటం లేదని పునరుద్ధరించాలని కోరారు. సోషల్ మీడియా కు బాగా ఆదరణ పెరిగిందని డిజిటల్ మీడియా ప్రాధాన్యత సంతరించుకున్నదని అయితే ఆశ వార్తల్లో విశ్వసనీయత ప్రజా ప్రయోజనాలు గీటురాయిగా ఉండాలన్నారు. సమస్యల పరిష్కారానికి జర్నలిస్టులు ఐక్యంగా పోరాడాలని కోరారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.మాధవరావు, జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు మల్యాల బాలస్వామి, సీనియర్ జర్నలిస్ట్ ఊషన్న, స్టాపర్ రాజు, ఉమ్మడి జిల్లా మాజీ ఉపాధ్యక్షులు కొండన్న యాదవ్, టౌన్ ప్రధాన కార్యదర్శి మన్యం, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షులు నవీన్, ఉర్దూ పత్రిక రిపోర్టర్ కమల్ తదితరులు మాట్లాడారు. అనంతరం గాంధీ జయంతి సందర్భంగా మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శివ, జిల్లా ఉపాధ్యక్షుడు యాకుబ్, సీనియర్ జర్నలిస్ట్ పొర్ణ రెడ్డి, అంజి, జర్నలిస్టులు, గోపాల్, బాబు, సీల్ మార్థి ఆంజనేయులు, వేణు గోపాల్, తరుణ్, సురేష్, విష్ణు, శ్రీకాంత్, విజయ్ కుమార్,కుమార్, వహిద్, మోహన్ బాబు, నరసింహ రాజు, సురేష్, శేఖర్, చిన్న, శివశంకర్, రాజు, ఫరూక్ పాటిల్, సి.రాజు, తిరుపతి, ఆలిమ్, తదితరులు పాల్గొన్నారు.

# ఆంజనేయ స్వామికి వెండి కిరీటం బహుకరణ



పెబ్బేరు, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): పెబ్బేరు మండలంలోని పాతపల్లి ఆంజనేయ స్వామి వారికి హైదరాబాద్ వాస్తవ్యులు వడ్ల సంధ్యారాణి భర్త వడ్ల రమేష్ అనే భక్తులు సోమవారం సుమారు రూ.70వేల రూపాయల విలువైన వెండి కిరీటం, స్వామి పాదాలు గ్రామసర్పంచ్ రవీందర్ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులుకు అందజేశారు.

# జర్నలిస్టుల ధర్నా విజయవంతం



**- టియుడబ్ల్యూ (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్**

పెబ్బేరు, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నేడు జరిగే జర్నలిస్టుల ధర్నా పెబ్బేరు పట్టణంలో విజయవంతం అయింది. టియుడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్టు యూనియన్ రాష్ట శాఖ పిలుపు మేరకు వనపర్తి జిల్లా అధ్యక్షులు జి.మధు గౌడ్ ఆధ్వర్యంలో పెబ్బేరు టీయూ డబ్ల్యూజె శాఖ పెబ్బేరు పట్టణ సుభాష్ చౌరస్తాలో నిర్వహించిన ధర్నా విజయవంతమైంది. ఈ సందర్భంగా జర్నలిస్టులు మాట్లాడుతూ దేశంలో మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలని, మీడియా కమిషన్ ఏర్పాటు చేసి ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డు, రైల్వే పాస్, పునరుద్ధరించాలని కోరారు. కార్యక్రమంలో బాలవర్ధన్, గోపాలకృష్ణ, విజయ్, బాలరాజు, కిరణ్, అతిక్, రాజేంద్రప్రసాద్, మోహన్, రాజు, జ్యోతిష్, ఉమాశంకర్, తరుణ్, విభూది కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి



**- ప్రభుత్వ విప్ గొంగిడి సునీత**

ఆలేరు, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్రెడ్డి అన్నారు. సోమవారం ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆలేరు పట్టణం బహదూర్ పేటకు చెందిన 70 మంది లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పట్టాలను ఆమె పంపిణీ చేసి మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 58 ద్వారా వేల మందికి సొంత ఇండ్లు రెగ్యులైజేషన్ కావడంతో హర్షం వ్యక్తం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ రాయపురం నరసింహులు, భేతి రాములు,జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ ఆడెపు బాలస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుండే సంపత్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లకు మద్దతు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



దామరచర్ల, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): దామరచర్ల మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో గత వారం రోజులు నుండి తమ హక్కుల సాధనకోసం నిరసన దీక్ష చేస్తున్న ఆశా వర్కర్ల కు మండల కాంగ్రెస్ పార్టీ పక్షాన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజుల శ్రీనివాస్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం ఆశా వర్కర్ల శ్రమ దోపిడీ చేస్తూ, వారిచేస్తున్న పనికి తగ్గ వేతనం ఇవ్వడం లేదని వెంటనే వారి జీతాలు పెంచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ సెల్ అధ్యక్షులు బత్తుల శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గోపాల్, సద్దాం, ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు, శివ చరణ్, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

# వెల్లంకి గ్రామంలో ఎమ్మెల్యే పర్యటన

- పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన
- పూర్తి చేసిన పనులు ప్రారంభం
- ఎడ్ల మహేందర్ రెడ్డి లాంటి సర్పంచ్ ఉండటం అదృష్టం
- బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి
- సొంత నిధులతో పనులు చేసున్న సర్పంచ్
- ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రశంసా













భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): జిల్లాలోని రామన్నపేట మండలంలోని వెల్లంకి గ్రామంలో రూ.20 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు, రూ. 10 లక్షల వ్యయంతో వడ్డెర సంఘ భవన నిర్మాణ పనులకి నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంఖుస్థాపన చేశారు. అనంతరం స్థానిక సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి స్వంత నిధులతో నిర్మించిన బస్ స్టాండ్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా సర్పంచ్ మాట్లాడుతూ నా గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసే వరకు అలిపిరి లేకుండా కృషి చేస్తానని, గ్రామ ప్రజలు ప్రతి ఒక్కరూ సహకరించాలని, నకిరేకల్ ఎమ్మెల్యే సహకారం తో అభివృద్ధికి ముందుకు వెళ్తున్నామని, ఈ సంధర్భంగా తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ గ్రామానికి ఎడ్ల మహేందర్ రెడ్డి లాంటి సర్పంచ్ ఉండటం మీ అదృష్టమని, ప్రభుత్వం నుండి వచ్చిన నిధులే కాకుండా లక్షల రూపాయల సొంత నిధులు, డబ్బులు ఖర్చు చేసి,గ్రామ



అభివృద్ధి చేసే తపన ఉన్న గొప్ప మనసున్న నాయకుడు అని కొనియాడారు. ఇలాంటి గొప్ప నాయకుడు వల్ల గ్రామం ఎప్పుడు అభివృద్ధి పదంలో ముందుంటుందని, ప్రతి ఒక్కరూ రాజకీయాలకి అతీతంగా సహకరించాలని అన్నారు. ఇలాంటి అభివృద్ధి ఎక్కడ చూడని విధంగా జరుగుతుందని గ్రామానికి రెండు వైపులా ముఖ ద్వారాలు ఉండటం, గ్రామ పంచాయతీ భవనం, బస్టాండ్, ఇలా చెప్పుకుంటూ పోతే ఒకటి కాదు, రెండు కాదు ఎన్నో అభివృద్ధి పనులకు దగ్గరుండి చేపించే బాధ్యత సర్పంచ్ తీసుకున్నారని ఎమ్మెల్యే అన్నారు. ఇలాంటి అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు,కేవలం తెలంగాణ ప్రభుత్వం లోనే సాధ్యం అని, చెప్పుకుంటే పోతే ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, మూడో సారి కూడా బిఆర్ఎస్ ప్రభుత్వానికే అవకాశం ఇవ్వాలని, కెసిఆర్ సీఎం అయితే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తారని, ప్రజలు ఎటువంటి ఆలోచన చేయకుండా కారు గుర్తుకి ఓటు వేయాలని, మీ గ్రామంలో అభివృద్ధి చేసి నేను మరల ఓట్లు అడుగుతున్న, ఇంకా అభివృద్ధి కోసం మరల నన్ను ఎమ్మెల్యే గా మూడో సారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే ఇంకా అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు..ఈ కార్యక్రమంలో ఎంపిపి కన్నెబోయిన జ్యోతి బలరాం, జెడ్పిటిసి పున్న లక్ష్మి జగన్మోహన్, సింగిల్ విండో ఛైర్మన్ నంద్యాల భిక్షం రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కంభంపాటి శ్రీనివాస్, సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, ఎంపిటిసి తిమ్మాపురం మహేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, కార్యదర్శి పోషబోయిన మల్లేశ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# హాస్పిటల్ లో రోగులకు పండ్లు బ్రెడ్లు పంపిణీ

- బిజెపి సీనియర్ నాయకురాలు నీలా రవికుమార్
- దేవరకొండ బిజెపి అభ్యర్థిగా నీలా రవికుమార్ ని ప్రకటించాలని వినతి



దేవరకొండ, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): నారి శక్తి వందన్ 33% శాతం మహిళా రిజర్వేషన్ లో భాగంగా దేవరకొండ నియోజకవర్గం నుండి నీలా రవినాయక్ రాత్లావత్(బీజేపీ సీనియర్ నాయకురాలు మీర్పేట్ కార్పొరేటర్ "అల్ ఇండియా బంజారా సేవాసంగ్ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు)కి బీజేపీ అభ్యర్థి గా ప్రకటించాలని రాష్ట్ర భారతీయ జనతా పార్టీ హైకామాండ్ కు రిక్వెస్ట్ చేస్తూ గాంధీ జయంతి రోజు మహిళల ఆధ్వర్యంలో దేవరకొండ లో పలు హాస్పిటల్స్ లో పండ్లు మరియు బ్రేడ్లు పంపకాలు చేశారు.

మహిళకు ఎక్కడ ఆపద ఉంటే అక్కడ నేను సైతం ఉన్నానంటూ అందరికంటే ముందుండే నీలా రవినాయక్ దేవరకొండ నియోజకవర్గం నుండి పోటి చేసే అవకాశం ఇస్తే నియోజకవర్గం లో మహిళలకు స్ఫూర్తి దాయకంగా ఉంటుందని.గతంలో డాక్టర్ "ప్రీతీ నుండి మొదలుకొని "చైత్ర" బాయి వరకు అలాగే ప్రియాంక రెడ్డి నుండి ఎల్బి నగర్ బాధిత మహిళా "లక్ష్మి"వరకు మహిళల కోసం అలుపెరుగనిపోరాటం చేసి గిరిజన బంజారా మహిళల ఔనత్యాన్ని దేశమంతా తెలంగాణ గల్లీ నుండి ఢిల్లీ వరకు తెలిసేలా పోరాటం చేసారని, అలాగే తెలంగాణ భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు పార్టీ ఇచ్చిన అన్ని కార్యక్రమాల్లో చురుకుగా తన వంతు పాత్ర పోషించడమే కాగా కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ చేపట్టిన ప్రజాసంగ్రామ యాత్రలో మొదటినుండి మూడోవా విడత వరకు అక్కడే ఉండీ పాదయాత్ర చేసారని మన దేవరకొండ నుండి ఎమ్మెల్యే అభ్యర్థి గా అవకాశం ఇస్తే తప్పకుండ గెలిపించుకొని తీరుతామని తెలిపారు.

# ఘనంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి



దేవరకద్ర ప్రతినిధి, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): వనపర్తి జిల్లా, దేవరకద్ర నియోజకవర్గం, మదనాపురం మండల కేంద్రంలో జాతిపిత మహాత్మా గాంధీ 154 వ జయంతి మరియు లాల్ బహదూర్ శాస్త్రి 119వ జయంతి వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా మదనాపురం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల నాగన్న మాట్లాడుతూ ఒకరు భారతదేశ స్వతంత్రానికి కారణమైన నాయకుల్లో ముఖ్యులు మహాత్మా గాంధీ మరొకరు స్వతంత్ర భారతావనిలో ముఖ్యమైన నాయకుల్లో లాల్ బహుదూర్ శాస్త్రి ప్రపంచానికి అహింసా సిద్ధాంతాన్ని అందించిన మహనీయులు గాంధీ , దేశ ఐక్యతను చాటిన మహనీయులు లాల్ బహుదూర్ శాస్త్రి సత్యాగ్రహమే ఆయుధంగా అహింస మార్గంలో పోరాడి కోట్లాది భారతీయులకు స్వేచ్ఛ, స్వాతంత్ర్యాలు అందించిన జాతిపిత మహాత్మా గాంధీ, భారత స్వాతంత్ర సమరయోధుడు, భారత మాజీ ప్రధాని జై జవాన్ జై కిసాన్ నినాదంతో దేశాన్ని సైనికపరంగా వ్యవసాయపరంగా పటిష్ట పరిచిన సమరయోధుడు లాల్ బహుదూర్ శాస్త్రి వీరి ఇరువురి జయంతి సందర్భంగా విగ్రహానికి మరియు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు వడ్డె కృష్ణ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మేదరి రామచంద్రయ్య, సత్యశీల రెడ్డి, వేమన, ఓబీసీ మండల అధ్యక్షులు రాఘవేంద్ర, మైనార్టీ మండల అధ్యక్షులు అస్సాన్, దంతనూరు గుగ్గిళ్ళ రాములు, గొల్ల నరసింహ, మన్యం కొండ, తిర్మాలయపల్లి రాములు, జనయ, శ్రీను, గట్టు, నెల్విడి గ్రామ పార్టీ అధ్యక్షులు విజయ్, మల్లేష్, ఎరుకలి మన్యం కొండ, తదితరులు పాల్గొన్నారు.

# సత్యమేవ జయతే పాదయాత్రను జయప్రదం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



పెబ్బేరు, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): పెబ్బేరు ఏఐసీసీ మరియు టీపిసిసి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలుపుమేరకు నేడు పెబ్బేరు టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కారుపాకుల వెంకట్ రాములు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సత్యమేవ జయతే పాదయాత్ర కు ఏఐసీసీ అబ్జర్వస్ మంజుల చంద్ర శేఖర్ రెడ్డి హాజరవగా ఇట్టి కార్యక్రమం భారత రాజ్యాంగ నిర్మాత అంబెడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి, అనంతరం పెబ్బేరు ప్రధాన విధుల గుండా స్వతంత్ర ఉద్యమ నినదాలు చేస్తూ, 9వ వార్డు న గల మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీగా చేరుకొని అక్కడ ఆ మహనీయునికి పూలమాలలు వేసి నివాళులర్పించి, ఆయన సేవలను కొనియాడారు. అనంతరం టిపిసిసి పిలుపు మేరకు నాయకులు, కార్యకర్తల చేత ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షుడు విజయ్ వర్ధన్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, వార్డ్ కౌన్సిలర్ అశ్విని సత్యనారాయణ, ఎస్సీ సెల్ మాజీ జిల్లా అధ్యక్షుడు గంధం రాజశేఖర్, టౌన్ ఉపాధ్యక్షుడు సునీల్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, జిల్లా బీసీ సెల్ నాయకులు రాములు యాదవ్, మండల ఎస్సీ అధ్యక్షుడు భానుచందర్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, బిసి సెల్ నాయకులు సహదేవ్, మైనార్టీ అధ్యక్షుడు షాబుద్దీన్, టౌన్ కిసాన్ సెల్ అధ్యక్షుడు జగదీశ్వర్ రెడ్డి, టౌన్ జనరల్ సెక్రటరీ యుగేందర్ రెడ్డి, మండల ఎస్టి సెల్ అధ్యక్షుడు రాజు నాయక్, టౌన్ మైనారిటీ అధ్యక్షుడు జహంగీర్, వనపర్తి అసెంబ్లీ నాయకులు సూగురు శివ, టౌన్ యూత్ అధ్యక్షుడు సాయిగౌడ్, మాజీ ఎంపిటిసి మన్యం, మండల సీనియర్ నాయకులు నరేందర్, డైరెక్టర్ రాములు, రాజ్ గౌడ్, గంధం అంజి, టైలర్ రాజ్ గౌడ్, వినయ్ కుమార్, వివిధ గ్రామల అధ్యక్షులు తిరుపతయ్య, పెబ్బేరు టౌన్ సోషల్ మీడియా అధ్యక్షుడు హేమంత్ రెడ్డి, వినోద్, గంధం రాములు, ఈశ్వర్ రెడ్డి, రమేష్, సిద్ధి అశోక్, శివ, వెంకటేష్, కాశన్న, బాలాగౌడ్, హామీన్, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# మీడియా రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

- అక్రిడేషన్ లేని జర్నలిస్టులకు కూడా ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు కేటాయించాలి



దేవరకొండ, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): దేశంలో మీడియా రక్షణ చట్టం అమలు చేయాలని దేవరకొండ డివిజన్ ప్రధాన కార్యదర్శి చిర్ర వెంకటరెడ్డి అన్నారు. ఇండియన్ జనరల్ లిస్ట్ యూనియన్ ఇచ్చిన దేశవ్యాపిత పిలుపుమేరకు సోమవారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు నల్ల బ్యాడ్జీలు ధరించి, ప్లకార్డులతో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఉదాసీనంగా వ్యవహరిస్తుందని ఆయన తెలిపారు. అక్రిడేషన్ జర్నలిస్టులకు రైల్వే పాసులు పునరుద్ధరించాలని కోరారు. జర్నలిస్టులపై దాడులు రోజురోజుకు మితిమీరి పోతున్నాయని వారికి రక్షణ కల్పించాలని ఆయన కోరారు. విధి నిర్వహణలో మరణించిన జర్నలిస్టుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మీడియాలో పనిచేసే ప్రతి జర్నలిస్టుకు ఆసుపత్రుల్లో చెల్లుబాటు అయ్యే విధంగా హెల్త్ కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పత్రికా విలేకరుల మండల అధ్యక్షులు మహమ్మద్ ఖయ్యూమ్, అవుట మల్లేష్, జటావత్ గణపతి, కాంపల్లి హుస్సేన్, కాసుల ఐలేష్ చారి, మూడవత్ పర్వతాలు, పేర్ల మహేష్, ఇమ్మడి చెన్నయ్య, లట్టుపల్లి శివ, వింజమూరి సత్యనారాయణ, ముడి శ్రీను, బల్మూరి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మ గాంధీ జయంతి వేడుకలు





పెబ్బేరు, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): భారత దేశానికి స్వతంత్రం సాధించడం కోసం ఎన్నో కష్టాలు అవమానాలు భరించి, అహింసతోనే ప్రపంచాన్ని జయించవచ్చని నిరూపించిన వీరుడు జాతిపిత మహాత్మా గాంధీ అని బీజేపీ మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్ అన్నారు. సోమవారం పెబ్బేరు మండలం, కంచిరావుపల్లి గ్రామంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి మండల అధ్యక్షుడు భగవంతు యాదవ్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రంగాపురం, తోమాలపల్లి గ్రామంలో మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, వెంకట్రామిరెడ్డి, శివారెడ్డి, దేవేందర్ నాయుడు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు చిన్నోడు, ఎస్సి సెల్ కార్యదర్శి వెంకటేష్, లక్ష్మణ్, వీరన్న, ఆటో బాలస్వామి, పిట్ట రాముడు, తదితరులు పాల్గొన్నారు.

# ఐదు రూపాయల భోజన పథకాన్ని ప్రారంభించిన బిజెపి నాయకులు లాలూ నాయక్




దేవరకొండ, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): బస్టాండ్ ఎదురుగా ఐదు రూపాయల భోజనం పథకాన్ని బిజెపి నాయకుడు కే ఎల్ ఎన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కేతావత్ లాలూ నాయక్ ప్రారంభించారు. సాధ్యం కానిది సాధ్యం చేసి చూపించినటువంటి వ్యక్తి లాలునాయక్ దేవరకొండ లో ఏ నాయకుడు చేయని పని బిజెపి నాయకులు చేశాడని ప్రజలు చెపుతున్నారు. గ్రామీణ ప్రాంతాల నుండి పనుల నిమిత్తం దేవరకొండ పట్టణానికి వచ్చివెళ్లే ప్రయాణికులకు పెద్ద మనస్సుతో అలోచించి 5 రూపాయలకే భోజనం అందించారు. ఇంట్లో తిన్నట్లే ఉందని చెప్పారు. 5రూపాయలకే పప్పు, కర్రీ, సాంబార్, పెరుగుతో భోజనం పెట్టడం పేదవారి వరంగా మారిందని చెబుతున్నారు. లాలు నాయక్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి పుట్టిన రోజు సందర్భంగా నా జీవిత కాలం 5 రూపాయల భోజన పతకాన్ని కొనసాగిస్తానని తెలిపారు. బడుగు బలహీన వర్గ వారికీ ఒక పూట భోజనం ఏర్పాటు చేయాలనీ సంకల్పంతో ఏర్పటు చేయడం జరిగిందని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని దేవరకొండ పప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బెజవాడ శేఖర్, అంకూరి నర్సింహా, పగిల్లా సాగర్, గుండాల అంజయ్య, జెల్లా భాస్కర్, సముద్రాల సహదేవులు, నేతల్ల వెంకటేష్, వల్లసాని వెంకన్న, ఆదిత్య, క్రాంతికుమార్ నీల ఇందిరా, బెల్జా మాధవి, గీతారాణి, చందీశ్వర్, వస్కుల సుధాకర్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సుడిగాలి పర్యటన

- ప్రజల కోసం ప్రగతి కోసం తెలంగాణ
- సామూహిక వ్యవసాయం వైపు అడుగులు వేయండి
- సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి





వనపర్తి టౌన్, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి, గోపాల్ పేట, రేవల్లి మండలాలలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సుడిగాలి పర్యటన చేశారు. నిరంజన్ రెడ్డి కార్యక్రమంలో మాట్లాడుతూ, 22 ఎకరాలకు ఏడు బోర్లు మంజూరు, గోపాల్ పేట మండలం మున్ననూరు దళిత రైతులకు రెండో పంట కోసం చేయూత, మొదటి పంట కోసం ఇప్పటికే మినీ ఎత్తిపోతల ఏర్పాటు  మినీ ఎత్తిపోతలతో వచ్చిన నీటికి పూజలు జయన్న తిరుమలాపూర్ రైతులకు కూడా చేయూతనందిస్తాం, సామూహిక వ్యవసాయంతో అన్ని విధాలా మేలు వ్యవసాయ కూలీల కొరత, సాగులో మనుషుల ఇబ్బందులు ఉండవు, మున్ననూరులో ఎస్సీ కార్పోరేషన్ కింద మంజూరైన బోర్ల తవ్వకానికి పూజలు, 9 ఏళ్లలో అన్ని రంగాల్లో సమూల మార్పులు. సాగునీటి రాకతో గ్రామాల్లోని ప్రజల జీవన స్థితిగతులలో మార్పు, గ్రామాలకు రహదారులతో పాటు విద్య, వైద్యం అందుబాటులో ఉండేలా చర్యలు, మొత్తం రూ.26 కోట్ల పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు, 18 శంకుస్థాపనలు, 19 ప్రారంభోత్సవాలు, 15 ఫార్మేషన్ రహదారులు, ఏడు బీటీ రహదారులు, 2 సీసీ రహదారులు, 1 సైడ్ డ్రెయిన్, 40 డబల్ బెడ్రూమ్ ఇండ్లు, 4 ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలు, 1 కాంపౌండ్ వాల్ కు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేసినట్టు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ చిత్రపటానికి వినతి పత్రం

- నిరసన తెలిపిన అంగన్వాడి,ఆశ వర్కర్లు, మధ్యాహ్నం భోజనం కార్మికులు



ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 02 (తీన్మార్ న్యూస్): మహాత్మా గాంధీజీ జయంతి పురస్కరించుకొని సోమవారం అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం కార్మికులు చేస్తున్న సమ్మె వద్ద గాంధీజీ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించి సమ్మెలో ఉన్న వారి సమస్యలు పరిష్కరించాలని గాంధీజీ చిత్రపటానికి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా సిఐటియు మున్సిపల్ కన్వీనర్ ఎల్లేష, మండల కన్వీనర్ బుగ్గరాములు, తులసిగారి నరసింహ మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు ఆయాలు 22 రోజులు, ఆశాలు 8 రోజులు, మధ్యాహ్న భోజనం కార్మికులు 5 రోజులుగా సమ్మె చేస్తున్నారని వారు గుర్తు చేశారు. 200 సంవత్సరాలు భారతదేశాన్ని పరిపాలించి దేశంలో ఉన్న సంపద కొల్ల కొట్టిన బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా జరిగిన స్వాతంత్ర పోరాటానికి గాంధీజీ నాయకత్వం ద్వారా దేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో గాంధీజీ పాత్ర కీలకమని తెలిపారు. రవి అస్తమించని బ్రిటిష్ పాలన అంతమయి 75 సంవత్సరాలు గడుస్తున్న పాలకులు మాత్రం కార్మికుల సమస్యలు పరిష్కరించకపోవడంతో సమ్మె బాట పట్టారన్నారు. సమ్మె చేస్తున్న వారి సమస్యలు పరిష్కరించకుండా రాజకీయాలు చేయడం, కార్మికులను బెదిరించడం, సమ్మెను విచ్చిన్నం చేయడం కాకుండా సమస్యలు పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అంగన్వాడీ యూనియన్ నాయకులు బేబీ, బాలమణి, గీత, వసంత, ఆండాలు, ఆశ యూనియన్ నాయకులు, మణెమ్మ, సుకన్య, లలిత, భాగ్యలక్ష్మి, చంద్రకళ, మరియమ్మ, జయ, నాగమణి, అనిత, సైదా, మధ్యాహ్న భోజన కార్మికులు జయమ్మ, ప్రేమలత, మంజుల, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణిలో ఘనంగా మహాత్ముని జయంతి వేడుకలు





రామన్నపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): కక్కిరేణీ గ్రామంలో జాతీ పిత మహాత్మా గాంధీ 154 వ జయంతి సందర్భంగా గ్రామ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రామన్నపేట ఎంపీపీ కన్నెబోయిన  జ్యోతి బలరాం, గ్రామ సర్పంచ్ పిట్ట కృష్ణారెడ్డి పాల్గోని మహాత్మునికి  పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పై కార్యక్రమంలో బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్కాఈశ్వరయ్య పాల్గోని వారు ప్రసంగిస్తూ  యువత, మహాత్ముని  ఆశయాలను నెరవేర్చుడానికి, మనమంతా కులమత, ప్రాంత రాజకీయాలకతీతంగా సేవా కార్యక్రమాలు చేయుటకు ముందుకు రావాలని సత్యం, అహింస, సత్యాగ్రహం, అనే మూడు ఆయుధాలతో బ్రిటిష్ వారిపై పోరాటం చేసి విజయం సాధించిన గొప్ప యోధుడు గాంధీజీ. అని ఈతరం రేపటితరం గాంధీ జీవన మార్గాన్ని తప్పక అధ్యయనం చేసుకోవాలని వారు అన్నారు. ఆర్య వైశ్య సంఘం గ్రామ అధ్యక్షులు దాచేపల్లి ఈశ్వరయ్య అధ్యక్షన జరిగిన ఈ కార్యక్రమంలో  గ్రామ ఉపసర్పంచ్ ముప్పిడి దయాకర్, సింగిల్ విండో డైరెక్టర్ పిట్ట రాంరెడ్డి, పంచాయతీ కార్యదర్శి ఉమా శంకర్, ఆర్గనైజర్ వేముల సైదులు, దాచేపల్లి రంగయ్య, దాచేపల్లి రమేష్, శ్రీనువాస్, రంగా విద్యాసాగర్, శ్రీను, మల్లయ్య, వెంకన్న దేవేందర్, అంగన్వాడీ టీచర్ మల్లిక, అనసూర్య, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు

- అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్



వనపర్తి టౌన్, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): రోడ్డు వెడల్పులో భాగంగా రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ విగ్రహానికి ఈరోజు వనపర్తి లోని నాయకులు సంఘాలు నివాళులు అర్పించారు. ఆ.వో.పా తో కలిపి సంయుక్తంగా గాంధీ మహాత్మునికి ఘనంగా నివాళులు అర్పించారు. ఐక్యవేదిక అధ్యక్షుడు సతీష్ యాదవ్ మాట్లాడుతూ, భారతదేశ స్వతంత్ర పోరాటంలో అహింస, సత్యాగ్రహ, సత్య మార్గంలో పయనించి దేశానికి స్వాతంత్రం తెచ్చిన గాంధీ ఆశయాలను కొనసాగిస్తామని, సమాజానికి ఆయన మార్గం దిక్సూచి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక అధ్యక్షునితో పాటు ఆ.వో.పా సంఘం నాయకులు ఎల్ శ్రీనివాసులు, కలకొండ శ్రీనివాసులు, శ్రీధర్, సంబు రమణ,తదితరులు పాల్గొన్నారు.

# రూ.4.32 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు



యాచారం, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): రంగారెడ్డి జిల్లా, ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, యాచారం మండలంలోని యాచారం, తక్కళ్ళపల్లి, కేసి తాండ, మంతన్ గౌరెల్లి గ్రామాలలో 4.32 కోట్ల రూపాయల విలువైన పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో అయా గ్రామాల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# టిఎస్ఆర్టిసి వనపర్తి డిపోలో ఘనంగా గాంధీ జన్మదిన వేడుకలు




వనపర్తి టౌన్, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): వనపర్తి డిపోలో డిపో మేనేజర్ వేణుగోపాల్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.  భారతదేశ స్వాతంత్ర ఉద్యమంలో వారు చేసిన పోరాటాలను గుర్తు చేసుకున్నారు. టిఎస్ఆర్టిసి వనపర్తి డిపోలో అసిస్టెంట్ మేనేజర్ దేవేందర్ గౌడ్ అధ్వర్యంలో జరిగిన మహాత్మా గాంధీ జయంతి వేడుకల్లో డిపో మేనేజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ వేణుగోపాల్ మాట్లాడుతూ గాంధీ అహింస మార్గంలో దేశ ప్రజల్లో చైతన్యం నింపి స్వాతంత్ర కోసం పోరాటం చేసి సాధించారు అని, భారత దేశ ప్రజల హృదయాలలో "జాతిపిత" గా నిలిచిపోయారని, భవిష్యత్తు తరాల కోసం గాంధేయ మార్గంలో సత్యం, అహింస లను పాటిస్తూ వారి ఆశయాల కొనసాగిద్దాం డిపో మేనేజర్ వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చంద్రమ్మ, టిఐటి మచుపల్లి కృష్ణ, ఏడిసి కే ఎస్ శెట్టి, డిసి సాయి రెడ్డి, తదితర అధికారులు డిపోలోని సిబ్బంది గ్యారేజీ మెకానికులు, డ్రైవర్, కండక్టర్లు, యూనియన్ ఏ కృష్ణయ్య, కె.కుర్మయ్య, కెఎంపీ ఎల్ రమేష్, రాచాల కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నారంలో ఆలయ పునర్నిర్మాణం పనులకు నిధులు మంజూరు

- ఆంజనేయ స్వామి ఆలయ శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య







రామన్నపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలం, ఎన్నారం గ్రామంలో రూ.40 లక్షల రూపాయల నిధులతో చేపట్టే ఆలయ పునర్నిర్మాణం పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని శంఖుస్థాపన చేశారు. ముందుగా గుడిలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసి పూర్తి చేసుకున్నాము. ఇప్పుడు గుడి పునర్నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకున్నాము మీరు పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ఇంకేమైనా నిధులు అవసరం పడితే మరల మంజూరు చేపిస్తానని, పలు చోట్ల ఏదైనా పనులు మిగిలి ఉంటే విడుతల వారీగా నిధులు మంజూరు చేసుకుని పూర్తి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కన్నెబోయిన జ్యోతిబలరాం, సర్పంచ్ మెట్టు మహేందర్ రెడ్డి, ఉప సర్పంచ్ పల్సం బిక్షం, మాజీ సర్పంచ్ లక్ష్మి కాంతరావు, లక్ష్మి నర్సు, అంజయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు కొండూరు శంకర్, నాయకులు, కార్యకర్తలు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వడాయిగూడెంలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



భువనగిరి, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్):మండలంలోని వడాయిగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం రోజున గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ ఆద్వర్యంలో (మహాత్మా గాంధీ) మోహన్ దాస్ కరంచంద్ గాంధీ గుప్తా 154వ జయంతి వేడుకలు గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులచే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో స్వచ్ఛతా హీ సేవా వజ్రోత్సవాలు చివరి రోజు సందర్భంగా గ్రామ సర్పంచ్ మనీష్ గౌడ్ మాట్లాడుతూ ముందుగా గ్రామ ప్రజలకు గాంధీ జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. మహాత్మా గాంధీ ఆనాడు ఉప్పు సత్యాగ్రహం, ఆనాటి బ్రిటిష్ పరిపాలన విధానాలకు ఆయన చేపట్టిన ఉద్యమాన్ని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, అప్పట్లో విదేశీ వస్త్రాలు వద్దు స్వదేశీ వస్త్రాలే ముద్దు అని గొప్పగా చెప్పిన మహానేత మహాత్మా గాంధీ అన్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, గ్రామ ప్రజలు కలసి ఈ సభలో ఉపాధి హామీ పనులు, గ్రామంలో ఉన్న పెండింగ్ పనులు, తదితర అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్, ఉప సర్పంచ్ నీల పోశెట్టి గౌడ్, ఎంపిటిసి రాంపల్లి కృష్ణ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, బిఆర్ఎస్ బూత్ కమిటీ కన్వీనర్ బబ్బూరి పోశెట్టి గౌడ్, ఫీల్డ్ అసిస్టెంట్ బబ్బూరి శంకర్ గౌడ్, గ్రామ కార్యదర్శి ఆమని, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల చంద్రయ్య యాదవ్, కో ఆప్షన్ సభ్యులు కళ్లెం క్రిష్ణా గౌడ్, గ్రామ వార్డు సభ్యులు బబ్బూరి సాగర్ గౌడ్, పబ్బాల రమేష్, కోటయ పోచయ్య, పబ్బాల మాధవి, బిఆర్ఎస్ నాయకులు చుక్కల మల్లయ్య యాదవ్, నోముల నర్సింహ్మ యాదవ్, పబ్బాల సంజీవ, ఎంఆర్పిఎస్ కోట సుధాకర్, కోట చంద్రశేఖర్, నాయకులు కోట బిక్షపతి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్త్రి 119 జయంతి వేడుకలు



భువనగిరి టౌన్, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ ఐ న్ టి యు సి అధ్యక్షులు దండు నరేష్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి లాల్ బహదూర్ శాస్రి 119వ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పిసిసి కార్యదర్శి మాజీ మార్కెట్ చైర్మెన్ పోత్నాక్ ప్రమోద్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు దర్గాయి హరి ప్రసాద్, దండు నరేష్ లు హాజరై మాట్లాడుతూ లాల్ బహదూర్ శాస్రి, మహాత్మా గాంధీ, జవర్ లాల్ నెహ్రూ అత్యంత ఆత్మీయుడుగా ఉండి 1947లో స్వాతంత్ర వచ్చిన తరువాత కాంగ్రెస్ పార్టీలో చేరి నెహ్రూ ప్రభుత్వంలో కేంద్ర రైల్వే శాఖ మంత్రిగా పనిచేసి కార్మికులకు ఎన్నో సేవలు చేసి అలాగే తరువాత కేంద్ర హెూమ్ శాఖ మంత్రిగా చేసి లహదర్ అదుపులో పెట్టిన గొప్ప వ్యక్తి గలవారు నెహ్రూ శానిత్యతో ఈ దేశానికి ద్వితీయ ప్రధాన మంత్రి అయి 1965లో ఇండో–పాకిస్తాన్ యుద్ధం కాలంలో ఈ దేశాన్ని నడిపిచాడు లాల్ బహదూర్ శాస్రి నినాదం జై జవాన్ జై కిసాన్ యుద్ధ సమయంలో బాగా ప్రచుర్యంలోకి వచ్చి ప్రస్తుత కాలం వరకు ప్రజల గుండెల్లో ఇప్పటి వరకు నిలిచిపోయే గొప్ప నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌసిలర్స్ ఈరపాక నర్సింహా, పడిగల రేణుక, ప్రదీప్, మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేటి కృష్ణ రెడ్డి, జిట్టా మల్లరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు నుచ్చు నాగయ్య, గణేష్, అశోక్, ఉపేందర్, క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

# పారుపల్లి గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ తోనే సాధ్యం

- బీర్ల ఐలయ్య సమక్షంలో కాంగ్రెస్ లోకి భారీగా చేరికలు



ఆలేరు ప్రతినిధి, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా, అలేరు నియోజకవర్గం, రాజపేట మండలం, పారుపల్లి గ్రామం నుండి టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బీర్ల ఐలయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ నుండి సుమారు 150 మంది కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. గ్రామనికి చెందిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్ గౌర బక్కయ్య, పాల సంఘం చైర్మన్ గౌర శ్రీశైలం తో పెద్దఎతున్న కాంగ్రెస్ లోకి చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో కడారు బాలయ్య, గౌర బాలరాజు, చీర భాస్కర్, గౌర శ్రీశైలం, జూకంటి రవి, జూకంటి బీరప్ప, పుప్పాల యాదయ్య, జూకంటి రవి, బుగ్గ స్వామి, జూకంటి సిద్ధులు, జూకంటి చిన్న వీరయ్య, జూకంటి చంద్రయ్య, మోటే సిద్ధులు, బుర్రి మల్లయ్య, రావుల సిద్దిరాజు, జూకంటి కొమురయ్య, ఉప్పలయ్య, గౌర సత్తయ్య, కాలే బిక్షపతి, చిన్న మల్లయ్య, చీర నర్సయ్య, జూకంటి సత్తయ్య, జూకంటి బాలయ్య, గౌరవ సిద్ధిరాములు, జూకంటి అయిలయ్య, ఎర్ర సిద్దయ్య, బుర్రి పర్వతాలు, చీర భాస్కర్, జూకంటి భరత్, బుగ్గ సిద్దులు, రావుల బాలకిషన్, చిన్న మల్లయ్య, రావుల బాలయ్య, వల్లపు వెంకట నరసయ్య, రావుల గోపాల్, కడారు చంద్రయ్య, తదితరులు కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు, జిల్లా, రాష్ట్ర నాయకులు, ఎంపీటీసీలు సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

# యువత అడుగులు బిఆర్ఎస్ వైపే

**– నిమిలా, దూది వెంకటపురం గ్రామాలలో బిఆర్ఎస్ అనుబంధ కమిటీల ఏర్పాటు**





రాజాపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): మండలంలోని నిమిలా, దూది వెంకటాపురం గ్రామాల్లో సోమవారం గొంగిడి మహేందర్ అన్న యువసేన గ్రామ కమిటీని గొంగిడి యువసేన మండల అధ్యక్షులు బిల్లకూరు రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. నిమిలా గ్రామ అధ్యక్షులుగా పులి మణికంఠ, దూదివెంకటాపురం అధ్యక్షులుగా ఉపాధ్యక్షులుగా చింతల బాలేష్, సెక్రెటరీ జనారల్ బోయిని బాబు, ప్రధాన కార్యదర్శి ఉచ్చింతలా మల్లేష్, చింతల రాజు, ఆర్గనైజేషన్ కార్యదర్శి మొర్రి బలకృష్ణ, కార్యదర్శి పిడిశెట్టి మహేష్, కోశాధికారి ఇంజ శ్రీకాంత్ ల కార్యవర్గ సభ్యులు లింగాల కాకయ్య, పండగ మస్తాన్, బోయిని సంపత్, నీల రాజు లు ఏకగ్రీవంగా ఎన్నికయారు. దూదివెంకటాపురంలో మహేంద్ర యువసేన యువసేన గ్రామ అధ్యక్షులుగా బీదనా రాజు ఉపాధ్యక్షులు కోరుకోప్పుల శివ, సెక్రెటరీ జనరల్ వాస్పురి శ్రీను, ప్రధాన కార్యదర్శులు తోడేటి అరవింద్, ఆర్గనైజ్ కార్యదర్శి ఎమ్మా ప్రశాంత్, సెక్రెటరీ చిమ్మ ప్రశాంత్, కోశాధికారి ఎండి ఇస్మాల్, కార్యవర్గ సభ్యులు మల్లేష్, అక్బర్, లోకేష్, శ్రీకాంత్ లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బిల్లకూరు రాజు మాట్లాడుతూ యువత అడుగులు టిఆర్ఎస్ వైపే అన్నారు. ఆలేరు అభివృద్ధి గొంగిడి దంపతుల తోనే సాధ్యమని అన్నారు. రానున్న ఎన్నికల్లో గొంగిడి సునీత మహేందర్రెడ్డి నీ అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు గా జడ్పిటిసి చామకూర గోపాల్ గౌడ్, నీముల గ్రామ శాఖ అధ్యక్షులు ఎండి యాకూబ్, జనరల్ సెక్రెటరీగా సిద్దు, దూది వెంకటాపురం గ్రామ శాఖ అధ్యక్షుడు వస్పురి రవి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నా కీర్తి కనకరాజు, మండల యువజన విభాగం ప్రధాన కార్యదర్శి గజ్జల రాజు, పట్టణ మహేంద్ర యువజన అధ్యక్షులు సిరిపంగా మహేష్, బిఆర్ఎస్ యువజన నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**– విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మర్రి నిరంజన్**





ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 02 (తీన్మార్ న్యూస్): ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ శేరి గూడ చౌరస్తాలో సోమవారం రోజు గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు ఇబ్రహీంపట్నం నియోజకవర్గం నాయకులు మర్రి నిరంజన్ రెడ్డి స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలామాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శాంతి, అహింస మార్గంలో పోరాడి దేశ ప్రజలకు స్వాతంత్రాన్ని అందించిన జాతిపిత మహాత్మా గాంధీ అని అన్నారు. జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళు లు అర్పిస్తున్నామని తెలిపారు. అనంతరం శెరిగూడ లో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి మర్రి నిరంజన్ రెడ్డి ఇల్లు ఇల్లు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ 6 ఆరు హామీల గురించి ప్రజలందరికీ వివరించారు. ఈసారి ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి అవకాశం కల్పించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రజల సంక్షేమం కోసమే పనిచేస్తుందని తెలిపారు. ఇచ్చిన హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుందని దిమా వ్యక్తం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్లపల్లి వెంకట్ రెడ్డి, రాఘవులు, రజనీకాంత్ గౌడ్, టేకుల కమలాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చేనమోని యాదగిరి, భూపతి గల్ల రాజు, గౌస్ పాషా, పెద్దిగారి శ్రీకాంత్, సోప్పురి రవికుమార్ (టోని), కప్పరి రాజు, గోపాల్, నవీన్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వంశీ నాయక్, శ్రావణ్, జిత్తు, అనుదీప్, పృధ్వి, తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ప్రపంచానికి ఆదర్శం

**– సర్పంచ్ జూకంటి మమతా బాలస్వామి**




రాజాపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): భారత జాతిపిత మహాత్మా గాంధీ చూపిన శాంతి సామరస్యం ద్వారా ఏ సమస్య అయినా పరిష్కరించుకోవచ్చని, స్వచ్ఛత కు పేరుగాంచిన మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకొని మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని రాజాపేట మండలం, కుర్రారం గ్రామ సర్పంచ్ జూకంటి మమతా బాలస్వామి అన్నారు. సోమవారం జాతిపిత మహాత్మా గాంధీ 154వ జయంతిని పురస్కరించుకుని గ్రామంలో గ్రామపంచాయతీ వద్ద మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మహాత్మా గాంధీ చెప్పిన విధంగా ప్రతి గ్రామంలో లో స్వచ్ఛత పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. గ్రామంలో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, మొక్కలు విరివిగా నాటి పర్యావరానాన్ని పరిరక్షించాలన్నారు. గాంధీజీ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచారని వారి సేవలను కొనియాడారు. అనంతరం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు మహాత్మాగాంధీ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటేష్, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.9కోట్ల తో నిర్మించే రోడ్డు పనులు శంఖుస్థాపన

**– పాల్గొన్న ఎమ్మెల్యే చిరుమర్తి**

**– పనులు తొందరగా పూర్తి చేయాలి**





భువనగిరి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండలంలోని సిరిపురం గ్రామంలో రూ.9 కోట్లతో నిర్మించనున్న ఇంద్రపాలనగరం – వెలిమినేడు వయా సిరిపురం బిటి రోడ్డు నిర్మాణానికి, రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న పలు సిసి రోడ్ల నిర్మాణ పనులకు, రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణ పనులకు నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య శంఖుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో గ్రామాలు ఎంతో అభివృద్ధి చెందుతున్నాయి అని, శంఖుస్థాపన చేసిన పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని, ఇంకేమైనా నిధులు అవసరం ఉంటే సమాచారం అందించాలని, నేను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అదనపు నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిపి కన్నెబోయిన జ్యోతి బలరాం, జెడ్పిటిసి పున్న లక్ష్మి జగన్ మోహన్, సింగిల్ విండో ఛైర్మెన్ నంద్యాల భిక్షం రెడ్డి, సర్పంచ్ అప్పం లక్ష్మీనర్సు, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ కంపంపాటి శ్రీనివాస్, రైతు బంధు సమితి మండల అధ్యక్షులు బొక్క మాధవ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు మందడి ఉదయ్ రెడ్డి, కార్యదర్శి పోషబోయిన మల్లేశ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# గుండెపోటుతో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ మృతి



నాగార్జునసాగర్, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): గుండెపోటుతో ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ మృతి చెందిన సంఘటన నందికొండలో సోమవారం చోటుచేసుకుంది. నాగార్జునసాగర్ డ్యాం ఎస్పీఎఫ్ ఆర్ఐ బాస్కర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం 2018 బ్యాచ్ కి చెందిన ఎస్పీఎఫ్ కానిస్టేబుల్ కే.నాగరాజు డ్యాంపైన విధులు నిర్వహిస్తుండగా సోమవారం ఛాతిలో నొప్పి రావడంతో వెంటనే అతని గమనించిన సిబ్బంది హుటాహుటినా స్థానిక కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రికి తరలించారు. చికిత్స అందిస్తుండగా మృతి చెందిపోందుతు గుండెపోటుతో మరణించినట్లుగా డాక్టరు నిర్ధారించారు. ఇతడి స్వస్థలం నేరేడుచర్ల గ్రామం, సూర్యపేట జిల్లా కాగా ఇటీవలే ఇతనికి వివాహం అయింది. పోస్టమార్టం అనంతరం పార్థవ దేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. ప్రభుత్వం నుండి దహనసంస్కరాల నిమిత్తం రూ. 20 వేలు నగదును డ్యాం ఆర్ఐ భాస్కర్ రెడ్డి మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.

# దీక్షలో పాల్గొన్న మండల మాజీ ప్రజా ప్రతినిధులు



రాజాపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): మాజీ ప్రజాప్రతినిధుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం హైదరాబాద్ ఇందిరాపార్క్ ధర్నా చౌక్ వద్ద తెలంగాణ రాష్ట్ర మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్స్ ఐక్యవేదిక రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో దీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో రాజాపేట మండలానికి చెందిన మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ఉన్న మాజీ ప్రజాప్రతినిధులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, ఖాళీ స్థలం ఉన్న వారికి 3 మూడు లక్షల గృహలక్ష్మి స్కీం సౌకర్యం కల్పించాలని, హైదరాబాదులో మాజీ ప్రజాప్రతిధుల భవనానికి నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమానికి చాలా సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజా ప్రతినిధులు బొంగోని ఉప్పలయ్య, కొమ్ము పాండు, రామిండ్ల నరేందర్, పాండవుల లక్ష్మణ్, బాలచంద్రయ్య, చెవుల నాయక్, లక్ష్మణ్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల అభివృద్ధియే మదర్ డైరీ లక్ష్యం

**– చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి**





రాజాపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): పాడి రైతుల సంక్షేమమే మదర్ డైరీ లక్ష్యమని నల్గొండ రంగారెడ్డి పాల ఉత్పత్తిదారుల సహాయ సహకార సంఘం చైర్మన్ లింగాల శ్రీకర్ రెడ్డి పేర్కొన్నారు.

సోమవారం మండలంలోని పారుపల్లి గ్రామంలో పాల సంఘం ఆధ్వర్యంలో చైర్మన్ కాలే నరసింహులు అధ్యక్షతన సమావేశం నిర్వహించి రైతులకు బ్యాటరీ లైట్లు, టిఫిన్ బాక్సులు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నష్టాల లో ఉన్న డైరీని లాభాల బాటలోకి తీసుకు వచ్చేందుకు ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. రైతులు ప్రమాద వశాత్తు మరణిస్తే కుటుంబానికి రూ.50000/- రూపాయల పారితోషికాన్ని డైరీ అందిస్తుందని, ఉత్పత్తిదారుడు సహజంగా మరణించి నట్లయితే రూ.5000/- రూపాయలు నుండి పదివేల రూపాయలకు పెంచినట్లు తెలిపారు. నాణ్యమైన పాలు పోసి అధిక ధరలను పొందాలని కోరారు. ప్రైవేట్ డైరీ లకు పాలు పోసి మోసపోవద్దని తెలిపారు. ప్రతి రైతు తన పాడి పశువులకు సబ్సిడీతో కూడిన ఇన్సూరెన్స్ చేసుకోవాలని సూచించారు. అనంతరం చైర్మన్ శ్రీకర్ రెడ్డినీ రాపోలు లక్ష్మారెడ్డి , పాడి రైతులు శాలువా, పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ మోత్కుపల్లి జ్యోతి ప్రవీణ్, స్థానిక సర్పంచ్ ఎడ్ల స్వరూపా రామచంద్ర రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి, మేనేజర్ శేఖర్, డైరెక్టర్స్ జూకంటి వీరయ్య, ఉప్పలయ్య, బాలమల్లు, మహేష్, మహేందర్, నగేషమ్మ, యాకయ్య, బిక్షపతి, వీరయ్య, దేశాయిరెడ్డి, గాలయ్య, సోమయ్య, సూపర్వైజర్ కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# 142 జి ఓ రద్దు కై వినతి పత్రం ఇచ్చిన జిల్లా నేత జయప్రకాశే



రాజోలి, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము జారీ చేసిన జి ఓ 142ను రద్దు చేయాలని తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ( ఐ ఎన్ టి యు సి)జోగులాంబ గద్వాల్ జిల్లా ప్రెసిడెంట్ జయప్రకాష్ రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన అక్టోబర్ 2న మహాత్మా గాంధీ జయంతి రోజున ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి ఓ 142 రద్దు పోరాట రాష్ట్ర స్టీరింగ్ కమిటీ పిలుపు మేరకు ఈ రోజు రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గాంధీ జయంతి రోజున ఆయన ఫోటో కు పూల దండలు వేసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రాజోలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మధుబాబు, యూనియన్ జిల్లా ఆర్గనైజర్ రంజిత్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దమ్మ, సువర్ణ, నిర్మల, శ్రీలత, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరికలు




రాజాపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): యాదగిరిగుట్టలో సోమవారం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి నివాసంలో రాజాపేట మండలం, బేగంపేట, నర్సాపురం గ్రామాల నుండి కాంగ్రెస్ పార్టీనాయకులు రాజాపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు నాగిర్తి రాజిరెడ్డి, బేగంపేట సర్పంచ్ పంబ కర్ణాకర్, ఎంపీటీసీ లేగల శ్రీలత, ఆధ్వర్యంలో 200 మంది బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. వారికి రాష్ట్ర టెస్కాబ్ వైస్ చైర్మన్, డిసిసిపి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి గులాబి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. విద్యార్థి విభాగం అధ్యక్షుడుపల్లె సంతోష్ గౌడ్ నర్సాపురంగ్రామ శాఖ అధ్యక్షుడు భాస్కర్ మండల సోషల్ మీడియా అధ్యక్షుడు గంధమల్ల సురేష్ ఆధ్వర్యంలో బేగంపేట సీనియర్ నాయకులు నీల భిక్షపతి, మల్లేష్, బాలకృష్ణ, నరసింహులు, సుమన్, రాజేష్ గౌడ్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్ అందజేత



రామన్నపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): మండలంలోని సిరిపురం గ్రామం లో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా హంస ఫౌండేషన్ లో శిక్షణ పొందిన బల్గురి శైలజ కు హంస ఫౌండేషన్ జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర మైనార్టీ సెల్ ఎస్కే చాంద్ తన చేతుల మీదుగా సహాయంగా ఉచితంగా కుట్టు మిషన్ ను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు శ్వాసక్తితో ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో బల్గూరి మహేష్, బండ లింగస్వామి, బల్గూరి చందన, మామిడి చందన, పోలేపాక పద్మ, చెక్క మనమ్మ, శ్రీజ, తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ కలలను నెరవేరుద్దాం



### సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి

ఆలేరు, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): గాంధీజీ కలలను నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సర్పంచ్ ఆరుట్ల ప్రసాద్ రెడ్డి అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండలంలోని కోలను పాకలోగాంధీ విగ్రహానికి పులమలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, వార్డు సభ్యులు గుర్రాల బాలరాజ్, తోడేటి నరేందర్, జంగా పరశురాములు, కో ఆప్షన్ సభ్యులు గాదే రాజిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



రామన్నపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): రామన్నపేట మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంఘం సభ్యులు పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి విజయనందం, కొంపల్లి సుదేష్, ఉప్పు ఈశ్వరయ్య, ఉప్పు శ్రీను, కొంపల్లి వెంకన్న, కొంపల్లి రాము, తమ్మిషెట్టి సందీప్, తమ్మిషేట్టి సతీష్, రామిని శ్రీను, రమిని నవీన్, కోతమసు మధు, షీలా నాగభూషణం, కామిషెట్టి రాదా కిషన్, కొంపల్లి నర్సయ్య, తాడిషెట్టి బాలరాజు, రామినీ అంజయ్య, కొత్తమసు కృష్ణమూర్తి, సాయిరాం, తదితరులు పాల్గొన్నారు

## 1989- 90 బ్యాచ్ విద్యార్థుల అపూర్వ కలయిక






రాజాపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): మండల కేంద్రానికి చెందిన ఎస్ఎస్సి 1989 - 90 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన వేడుకలు జడ్.పి.హెచ్.ఎస్ రాజాపేట లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొని వారి అనుభవాలను మిత్రులతో పాలుపంచుకున్నారు. అనంతరం తమకు 33 సంవత్సరాల క్రితం విద్యాభ్యాసం నేర్పిన గురువులను ఘనంగా స్వాగతించి వారికి ఘన సన్మానం చేశారు. వారి ఆశీర్వచనాలు పొందారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఎంపీటీసీ దాచేపల్లి రాజు, వెంకటేష్, బ్రహ్మాచారి, డీజే లక్ష్మణ్, కాకళ్ల ఉపేందర్, మల్లేశం, దేవానాదం, నగేష్ కుమార్, కృష్ణవేణి, శోభారాణి, సిహెచ్ రాజు, అంకతి బాలరాజ్, భాగ్యలక్ష్మి, పద్మావతి, తదితరులు పాల్గొన్నారు.

### ప్రాథమిక వైద్యం.. బస్తీ దవాఖానాలతో పరిపుష్టం

సిద్దిపేట:ప్రభుత్వ ఆసుపత్రుల సేవలు.. విస్తృతం అవుతున్నాయి. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు చొరవతో సిద్దిపేటకు ఐదు బస్తీ దవాఖానాలు మంజూరవగా మూడు అందుబాటులోకి వచ్చాయి. ఇందిరమ్మ కాలనీలో నిర్మించిన మరోటి ప్రారంభానికి సిద్ధమైంది. నేడు మంత్రి ప్రారంభించ నున్నారు. జిల్లా కేంద్రంలో కేసీఆర్ నగర్, కాళ్లకుంట కాలనీ, భరోసా కేంద్రం కింద అంతస్తులో ఒకటి చొప్పున బస్తీ దవాఖానా అందుబాటులోకి వచ్చింది. ఆయా చోట్ల సగటున రోజుకు 300 మంది సేవలు వినియోగించుకుంటున్నారు. ప్రసుత్తం ఇందిరమ్మ అందనున్నాయి. ఒకరు చొప్పున వైద్యుడు, స్టాఫ్‌నర్సు, ఔషధ, ల్యాబ్ గదులు తీర్చిదిద్దారు. నిత్యం ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కొనసాగనుంది. డయాగ్నొస్టిగ్ హబ్ సహకారంతో 59 రకాల పరీక్షల నిర్వహణకు వీలుగా నమూనాలు ఇక్కడి నుంచి అందించే సదుపాయం అందుబాటులోకి రానుంది. సిద్దిపేట మినహాయిస్తే జిల్లాకు మరో ఐదు బస్తీ దవాఖానాలు మంజూరవగా.. హుస్నాబాద్, గజ్వేల్, దుబ్బాకలో పనులు పూర్తయ్యాయని, త్వరలోనే ప్రారంభిస్తామని జిల్లా వైద్యాధికారి కాశీనాథ్ తెలిపారు.

# అంబులెన్స్ డ్రైవర్ కు జీతాలు, డీజిల్ ఎట్లా..!

- పక్క మండలంలోది మీ మండలానికి వస్తాదనడం సిగ్గుచేటు
- నిరుద్యోగ భృతి ఇస్తే డ్రైవర్ గా పనిచేస్తాం
- రాష్ట్ర ప్రభుత్వానికి డ్రైవర్ కు ఇచ్చే జీతం భారం తగ్గిస్తాం
- ఎమ్మెల్యే గండ్ర పై నిప్పులు చెరిగిన దళిత, విద్యార్థి సంఘాల నాయకులు

శాయంపేట, అక్టోబర్ 02 (తీన్మార్ న్యూస్): శాయంపేట మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో దళిత నాయకులు, ఏబిఎస్ఎఫ్, డివైఎఫ్ఐ, బిఎస్ఎస్, సంఘాల నాయకులు మాట్లాడుతూ శాయంపేట మండలానికి అంబులెన్స్ కావాలి అని గత నాలుగైదు సంవత్సరాలుగా ప్రజలు కోరుతున్నప్పటికీ ఇప్పటివరకు అంబులెన్స్ సౌకర్యాలు ఏర్పాటు చేయకపోవడం ప్రజల పట్ల పాలకుల ఆలోచన విధానం ఏ విధంగా ఉందో స్పష్టంగా అర్థం అవుతుంది. 24 గ్రామ పంచాయతీలు అధిక జనాభా కలిగి ఉన్న ప్రతిరోజు ఏదో ఒక సందర్భంలో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి, ప్రమాదం జరిగినప్పుడు అంబులెన్స్ కి ఫోన్ చేయగా ఇతర మండలాల నుండి ప్రమాద స్థలానికి వాహనం వచ్చేసరికి దాదాపు గంటా రెండు గంటల సమయం పడుతుంది. ఈ లోగా జరగాల్సిన ఘోరం జరిగిపోతూనే ఉంది, కాబట్టి ఆదివారం అంబులెన్స్ కావాలి అని ఎమ్మెల్యేకి వినతిపత్రం ఇచ్చిన సందర్భంలో అంబులెన్స్ ఇక్కడ ఎందుకు పక్క మండలంలో ఉంది కదా.. అది వస్తుంది కదా, డ్రైవర్ కు జీతాలు ఎట్లా, మరియు డీజిల్ ఖర్చులు ఎట్లా అని మాట్లాడిన ఎమ్మెల్యే మాట తీరు చూస్తే ప్రజల ఆరోగ్యాల పట్ల ఆయనకున్న చిత్తశుద్ధి ఏంటో స్పష్టంగా అర్థం అవుతుంది. అంబులెన్స్ డ్రైవర్ కు మరియు డీజిల్‌కు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చే స్తోమత లేకపోతే నిరుద్యోగులకు ఇవ్వాల్సిన నిరుద్యోగ భృతి ఇచ్చినట్లయితే




జీతాలు తీసుకోకుండా మా మండల ప్రజల కొరకు ఉచితంగా సేవ చేయడానికి యువకులం సిద్ధంగా ఉన్నామని ఎమ్మెల్యేకి తెలియజేశారు. కాబట్టి తక్షణమే అంబులెన్స్ వాహనాన్ని ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని లేనిపక్షంలో ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు అని ఓటు ద్వారా తగిన సమాధానం చెప్తామని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మంద సురేష్, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి, బిఎస్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ముగ్గం సుమన్, ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా కన్వీనర్ నాగుల పవన్ కళ్యాణ్, ఏ బి ఎస్ ఎఫ్ నాయకులు జిల్లా నాయకులునాలిక ప్రతాప్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ చీరల ఆర్డర్లకు నిరీక్షణ!




సిరిసిల్ల:రాష్ట్ర ప్రభుత్వం బతకమ్మ పండుగ కానుకగా మహిళలకు అందజేసే చీరల డిజైన్ల ఎంపికలో జాప్యం వీడటం లేదు. ఏటా జనవరిలోనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు ఆర్డర్లు వచ్చేవి. దీని కోసం జిల్లా చేనేత, జౌళిశాఖ ఇటీవల రెండు రకాల నమూనాలతో వివిధ డిజైన్లు సిద్ధం చేయించింది. వాటిలో ప్రింటెడ్ నమూనా బాగున్నా వాటి ఉత్పత్తిలో సిరిసిల్ల నేతన్న ప్రతిభకు పెద్దగా అవకాశం లేదు. కేవలం జరీ నూలు అంచుల్లో డిజైన్లు వస్తాయి. మిగతా అంతా వివిధ రకాల ప్రింటింగ్ డిజైన్లు ఉంటాయి. మరో రకంలో పూర్తిగా డాబీ, జకార్డ్ పరికరాలు అమర్చిన మరమగ్గాలపై (టైఅండ్‌డై) రంగులు అద్దిన నూలుతో వివిధ డిజైన్లుగా నిర్ణయించారు. ఈ రెండు నమూనాలను జిల్లా వస్త్ర పరిశ్రమలో తయారు చేయించి టెస్కోకు పంపారు. రెండో రకం డిజైన్ల ఉత్పత్తికి పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. వస్త్రోత్పత్తుల ఆర్డర్లు అంటే కేవలం కార్మికుల ఉపాధి కోసమే కాదు. వారిలోని నైపుణ్యాలను రాష్ట్రానికి పరిచయం చేయాలనేది ముఖ్య ఉద్దేశం. టైఅండ్‌డై నూలుతో తయారు చేసే చీరలు పట్టు చీరలను పోలి ఉంటాయి. వీటిని డాబీ, జకార్డ్ పరికరాలు అమర్చిన మరమగ్గాలపై ఉత్పత్తి చేస్తే ఆకర్షణీయమైన డిజైన్లు వస్తాయి. జిల్లా పరిశ్రమలో 30 వేల మరమగ్గాల్లో 14 వేల మరమగ్గాలు మాత్రమే డాబీ, జకార్డ్‌లు అమర్చి ఉన్నాయి. మూడేళ్ల క్రితం ఇలాంటి ఆర్డర్లు వచ్చాయి. వీటికోసం పరిశ్రమ వర్గాలు గుజరాత్, మహారాష్ట్ర, చెన్నైలోని వస్త్ర పరిశ్రమల నుంచి వీటిని కొనుగోలు చేసి తీసుకొచ్చారు. వీటిని బిగించడంలో అప్పుడు కార్మికుల కొరత ఉండేది. ఈ సారి ఆర్డర్లు ముందు అందజేస్తే వీటిని సరిచేసుకోవడం, డిజైన్లకు తగ్గట్టుగా మార్చుకోవాల్సి ఉంటుంది. దీనికితోడు జిల్లా పరిశ్రమలో అయిదు వేల మంది కార్మికులు మాత్రమే ఉన్నారు.

వీటిపై పని చేసేందుకు అదనంగా కార్మికులు అవసరం. బతుకమ్మ చీరల ఉత్పత్తి సమయంలో ఝార?ండ్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర నుంచి సుమారు రెండు వేల మంది కార్మికులు సిరిసిల్లకు వస్తారు. ప్రభుత్వం కోటి బతుకమ్మ చీరలకు రూ.350 కోట్లు బడ్జెట్ కేటాయించింది. వీటిలో ఉత్పత్తి వరకు రూ.250 కోట్లగా నిర్ణయించారు. అయితే చీరల ఉత్పత్తిలో వాడే నూలుపై పరిశ్రమ వర్గాల్లో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వందశాతం పాలిస్టర్ నూలు వాడకంతో ఉత్పత్తిలో వేగం పెరుగుతున్నా.. వాటిని ధరించడంలో చాలా మంది విముఖత వ్యక్తం చేస్తున్నారు. చీరల ఉత్పత్తిలో పూర్తి పాలిస్టర్ నూలు కాకుండా కాటన్ నూలును కలపాలనే డిమాండ్ పరిశ్రమ వర్గాల్లో ఉంది. నేతన్న నైపుణ్యంతో తయారు చేసిన చీరలు మహిళలను ఆకట్టుకుని వాటిని ఉపయోగిస్తేనే సిరిసిల్ల వస్త్ర పరిశ్రమకు గుర్తింపు వస్తుందనేది వస్త్రోత్పత్తిదారులు అభిప్రాయపడుతున్నారు. వారి వినతిని రాష్ట్ర చేనేత, జౌళిశాఖ ఉన్నతాధికారుల దృష్టికి కూడా తీసుకెళ్లారు. అయితే ఇప్పటికీ నూలుపై ఉన్నతాధికారుల నుంచి స్పష్టత రాలేదు.

# సిద్దిపేట, మెదక్ జిల్లాలకు కాళేశ్వరం జలాలు

ధర్మారం:కాళేశ్వరం పథకం ద్వారా సూర్యాపేట, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లోని కొత్త, పాత ఆయకట్టుకు పూర్తి స్థాయిలో నీరందించేందుకు నీటిపారుదల శాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ మేరకు పంపుహౌస్‌లలో ఎక్కువ మోటార్లను నడిపిస్తున్నారు. కొద్ది రోజులుగా ప్రాజెక్టు లింక్-1(ఎల్లంపల్లి ప్రాజెక్టుకు దిగువన), లింక్-2(ఎల్లంపల్లికి ఎగువన) పంపుహౌస్‌లలో పరిమిత సంఖ్యలో మోటార్లను నడిపించి మధ్యమానేరు, దిగువ మానేరు జలాశయాల వరకు మాత్రమే తరలించా రు. తాజాగా అన్ని పంపుహౌస్‌లలో ఎక్కువ మోటార్లను నడిపిస్తున్నారు. మధ్యమానేరు జలాశయానికి 18,900 క్యూసెక్కుల చొప్పున ప్రవాహం చేరుతోంది. రోజుకు 0.75 టీఎంసీ చొప్పున 15 రోజుల పాటు కొనసాగిస్తామని ఈఎన్‌సీ నల్ల వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రస్తుతం శ్రీరాజరాజేశ్వర జలాశయం(మధ్య మానేరు)లో 21 టీఎంసీలుండగా 22 టీఎంసీలకు, ఎల్ఎండీలో 13.5 టీఎంసీలు నిల్వ ఉండగా 20 టీఎంసీలకు పెంచ



నున్నారు. గతేడాది ప్రాజెక్టు నాలుగో దశలోని సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో 40 వేల ఎకరాలకు సాగునీరందించారు. మరో 1.20 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు సాగునీరందిం చేందుకు పనులు పూర్తయ్యాయి. ఈ రెండు జిల్లాల్లో 1.62 లక్షల ఎకరాలకు నీరందించనున్నారు. అన్నపూర్ణ రిజర్వాయర్, రంగనాయక సాగర్, కొండపోచమ్మ జలాశయం, మల్లన్నసాగర్‌లకూ నీటిని ఎత్తిపోస్తామని ఈఎన్‌సీ వివరించారు.

# 345 పనులు.. రూ.26.73 కోట్ల నిధులు



నిర్మల్ :సారంగాపూర్ మండలం ప్యారమూర్ గ్రామంలోని ఓ కాలనీలో ఉపాధి హామీ పథకం కింద రూ.20 లక్షలతో సీసీ రహదారి నిధులు మంజూరయ్యాయి. ఇక్కడ మరో సీసీ రోడ్డు నిర్మించనున్నారు. నిర్మల్ మండలం ఎల్లాపేట్‌లోని ఓ వీధిలో రూ.15 లక్షలతో సీసీ రహదారి పనులు చేపడుతున్నారు. ఇదివరకు వీటికి పంచాయతీ తీర్మానం పొందారు. ఈ రెండు గ్రామాల్లోనూ పనులు ప్రారంభమయ్యాయి. ఉపాధి హామీ పథకం కింద మంజూరైన నిధులతో పల్లెల్లోని అంతర్గత రహదారుల నిర్మాణాలకు మోక్షం లభించింది. సీసీ రోడ్లు, మురుగుకాలువల నిర్మాణాలకు రూ.26.73 కోట్లు వెచ్చిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేసింది. పల్లె ప్రగతి కింద 15వ ఆర్థిక సంఘ నిధులతో గ్రామాల్లో పలు పనులకు సరిపోకపోవడంతో చాలా గ్రామాల్లో రహదారులు, మురుగుకాలువలు లేక ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అభివృద్ధి పనులకు నిధుల్లేకపోవడంతో వీటితో కొంత ఊరట లభించింది. జిల్లాలోని 18 గ్రామీణ మండలాల్లోని 396 పంచాయతీలు ఉన్నాయి. ఆయా పల్లెల్లో సీసీ రహదారులు, మురుగుకాలువల నిర్మాణాలకు సంబంధించి అధికారులు ప్రతిపాదనలు పంపించారు. 345 పనులు చేపట్టాలని నిర్ణయించారు. ముథోల్ నియోజకవర్గంలోని బాసరలో 12, భైంసాలో 27, కుభీరులో 34, కుంటాలలో 13, లోకేశ్వరంలో 25, ముథోల్‌లో 11, తానూరులో 18, నిర్మల్ నియోజకవర్గంలోని నర్సాపూర్(జి)లో 09, దిలవర్‌పూర్‌లో 10, లక్ష్మణచాందలో 08, మామడలో 17, నిర్మల్‌లో 06, సారంగాపూర్‌లో 22, సోన్‌లో 13, ఖానాపూర్ నియోజకవర్గంలోని దస్తురాబాద్‌లో 27, కడెంలో 42, ఖానాపూర్‌లో 33, పెంబిలో 16 పనులు చేపట్టనున్నారు. ప్రతి సంవత్సరం ఉపాధి హామీ పథకం కింద చేపట్టనున్న సీసీ రహదారులు, మురుగుకాలువల నిర్మాణాలకు సంబంధించి మెటీరియల్ కాంపోనెంట్ నిధులు విడుదల చేస్తారు. వీటిలో కూలీలకు 40 శాతం, నిర్మాణ సామగ్రి కింద 60 శాతం నిధులు ఆయా పంచాయతీలకు కేటాయించారు. ఈ పనులు పంచాయతీరాజ్‌శాఖ పర్యవేక్షణలో జరగనున్నాయి. పల్లెల్లో సీసీ రహదారులు, మురుగుకాలువల నిర్మాణాలు పంచాయతీ పాలకవర్గ తీర్మానం మేరకు చేపట్టనున్నారు. గడువు ముగిసిన తర్వాత పనులు చేస్తే బిల్లులు మంజూరు చేయరు. సకాలంలో నాణ్యతతో పనులు చేపడితేనే నిధులు విడుదల చేయనున్నారు. అయితే సమయం తక్కువగా ఉందని హడావుడిగా పనులు చేసే అవకాశం ఉంది.

## రాజాపేట లో స్వచ్ఛభారత్, శ్రమదానం





రాజాపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్రంలో స్వచ్ఛభారత్ శ్రమదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటసేపు మాత్మ గాంధీ కూడలి వద్ద చెత్తను తొలగిస్తూ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ పరిశుభ్రతపై ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా ఉన్నప్పుడే అనేక వ్యాధులు దరి చేరవని, భవిష్యత్తు తరానికి స్వచ్ఛ భారతాన్ని అందించిన వారమవుతామని అన్నారు. ఇల్లు, ఇంటి పరిసరాలు నిత్యం పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కాయితి బాల్ రెడ్డి ఆధ్వర్యంలో జరగగా ఎంపీటీసీ దాచేపల్లి రాజు జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎర్రగోకుల వినోద్, పాల చైర్మన్ గాండ్ల నర్సింగరావు, కాసోజు సంపత్, విరు సురేష్, ఎక్కడదేవి శ్రీహరి, కొన్నె విజయ్ కుమార్, తదితరులున్నారు. గ్రామపంచాయతీ సిబ్బందిని చేనేత శాలువలతో సత్కరించి వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు చెప్పారు.

## కొత్త జాల లో గాంధీ జయంతి వేడుకలు, గ్రామసభ







రాజాపేట, అక్టోబర్ 02(తీన్మార్ న్యూస్): మండలంలోని కొత్తజాల గ్రామంలో సోమవారం గాంధీ జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ వద్ద సర్పంచ్ ఠాగూర్ ధర్మేందర్ సింగ్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆజాదిక అమృత్ లో భాగంగా స్వచ్ఛత హి సేవా పక్షోత్సవాలు ముగింపు కార్యక్రమం సందర్భంగా గ్రామసభ నిర్వహించారు.

అనంతరం గ్రామపంచాయతీ సిబ్బంది ని గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామస్తులు తో కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పాండరి, మాజీ ఉపసర్పంచ్ ఎండి.జలీల్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, ఫీల్డ్ అసిస్టెంట్, బుక్ కీపర్, ఆశా వర్కర్లు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు



రాజాపేట, అక్టోబర్ 02 : (తీన్మార్ న్యూస్): రాజపేట మండల కేంద్ర0లో సోమవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మహేందర్ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. శాంతి, అహింస ద్వారానే మనుగడ సాధ్యమని మన దేశం ప్రపంచానికి తెలియపరచిన గొప్ప దేశం అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యువత, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# గడప గడపలో సమస్యల ఏకరవు

బుచ్చెయ్యపేట : గడపగడప మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకు ప్రజలు సమస్యలు ఏకరవు పెట్టారు. లోపూడి, ఎల్.సింగవరం పంచాయతీల్లో చేపట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కె.ధర్మశ్రీ ఇంటింటికెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. లోపూడిలో కోతులు పట్టివేత కార్యక్రమం అసంపూర్తిగా నిలిచిపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తంచేశారు. కోతులు వలన పంటలు కోల్పోతున్నందున వాటిని పూర్తిగా పట్టివేసేలా చర్యలు తీసుకోవాలని బండి రాజారావు, బాబూరావు, చిట్టిబాబు, సాయం రమేష్ తదితరులు కోరారు. స్థానిక ఎస్సీకాలనీలో కమ్యూనిటీ హాలు, ఎల్.సింగవరంలో కమ్యూనిటీ హాలు, జంగాల వీధిలో నీటిఎద్దడి నివారణకు చేతి బోరు మంజూరు చేయాలని ఆయా ప్రాంతాల వారు కోరారు. స్థానిక ప్రాథమిక పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పశువులు లోపలకు వస్తున్నాయని, చిన్న పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నందున ప్రహరీగోడ నిర్మించాలని, చేతి బోరు మంజూరు చేయాలని గ్రామస్థులు కోరారు. నిబంధనల పేరుతో పింఛన్ రద్దు చేయడంతో బతుకు భారంగా మారిందిన వేపాడ దేముడమ్మ కంటతడి పెట్టింది. పింఛన్ మంజూరు చేసి ఆదుకోవాలని కోరింది. హౌసింగ్ ఇళ్లు మంజూరు చేయాలని కె.రామయ్యమ్మ కోరింది. బీఎన్ రోడ్డు గోతులమయంగా మారడంతో ప్రయాణం నరకంగా మారిందని వేపాడ



కుమారి ఆవేదన వ్యక్తం చేసింది. తనకు గతంలో మంజూరు చేసిన త్రిచక్ర సైకిల్ పూర్తిగా పాడవడంతో కొత్త త్రిచక్ర మోటారు వాహనం మంజూరు చేయించాలని దివ్యాంగురాలు రేణం రామలక్ష్మి కోరింది. లోపూడి, ఎల్.సింగవరంలో రూ.5 లక్షలు చొప్పున కమ్యూనిటీ హాలు నిర్మాణం, ఎల్.సింగవరంలో పాఠశాలకు ప్రహరీగోడ, చేతి బోరు, జంగాల వీధిలో చేతి బోరు మంజూరు చేస్తున్నట్టు ఎమ్మెల్యే కె.ధర్మశ్రీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, బంగారుమెట్ట పీఏసీఎస్ చైర్‌పర్సన్ సాయం రమేష్, వ్యవసాయ శాఖ జిల్లా బోర్డు డైరెక్టర్ గుడాల అనంద్, సర్పంచ్ వేపాడ మనిషా, ఎంపీడీఓ సువర్ణరాజు, ఏపీఓ మురళీ, హౌసింగ్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈలు గోపినాథ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# మైనార్టీలకు వరం.. గురుకులం

కాగజ్‌నగర్, : మైనార్టీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యనందించేందుకు సర్కారు కృషి చేస్తున్నది. ఈ మేరకు ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలం బలగల గ్రామంలో బాయ్స్-1, బాయ్స్-2 గురుకులాలు ఏర్పాటు చేసింది. అలాగే ఆసిఫాబాద్ మండలంలో సొంత భవనానికి ఇటీవల నిధులు మంజూరయ్యాయి. అధికారులు స్థల సేకరణలో నిమగ్నమయ్యారు. కాగజ్‌నగర్ మండలం బలగల గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ గురుకులాలు బాయ్స్-1, బాయ్స్-2 ఏర్పాటు చేసింది. ఒక్కో మైనార్టీ గురుకులానికి రూ. 18 కోట్లు కేటాయించింది. అత్యాధునికంగా భవనాలు నిర్మించింది. భోజనశాల, వంటశాల, ప్రిన్సిపాల్, సిబ్బందికి క్వార్టర్స్, వేడి నీళ్ల కోసం గ్రీజర్లు, తాగునీటి కోసం శుద్ధ జల ప్లాంటుతో పాటు సకల సౌకర్యాలు కల్పించింది. సీసీ కెమెరాలు ఏర్పాటు చేసింది. త్వరలో కంప్యూటర్స్ అందించనున్నది. ప్రస్తుతం బాయ్స్-1లో 416, బాయ్స్-2లో 401 మంది విద్యార్థులు చదువుతున్నా రు. బాయ్స్-1లో ఎనిమిది మంది జూనియర్ లెక్చరర్లు, 26 మంది టీచింగ్, 10 మంది నాన్ టీచింగ్, బాయ్స్-2లో ఎడుగురు జూనియర్ లెర్చరర్లు, 21 మంది టీచింగ్ సిబ్బంది, 8 మంది నాన్ టీచింగ్ సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. మైనార్టీ గురుకుల విద్యాలయం బాయ్స్-1లో గతేడాది పదో తరగతి ఫలితాల్లో 95 శాతం, ఇంటర్‌లో 98 శాతం ఫలితాలు వచ్చాయి. బాయ్స్-2లో గతేడాది పదో తరగతి ఫలితాల్లో 90 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఇంటర్‌లో 89 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులకు యూనిఫాంలు, పుస్తకాలు ఉచితంగా అందిస్తూ కార్పొరేట్‌కు దీటుగా వసతులు కల్పించారు. ఆంగ్ల బోధనతోపాటు పోషక విలువలు కలిగిన ఆహారం, శుద్ధజలం అందిస్తు




న్నారు. ప్రతిరోజూ పాలు, గుడ్లు, పండ్లు, వారానికోసారి చికెన్ ఇస్తున్నారు. ఒక్కో విద్యార్థిపై ఏడాదికి రూ. లక్షకుపైగా ఖర్చు చేస్తున్నారు. మైనార్టీ గురుకుల విద్యాలయాల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు మూడు నెలలకో సారి కాస్మోటిక్ కిట్ అందిస్తున్నారు. ఆ కిట్‌లో తల నూనె, టూత్ పేస్ట్, టూత్ బ్రష్, సబ్బులు, దువ్వెన తదితర సామగ్రి ఉంటుంది. అంతేగాకుండా రెండు జతల యునిఫాంలు, బుక్స్ ఉచితంగా అందించడం జరుగుతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ గురుకులాల్లో ఐదో తరగతిలో ప్రవేశాల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నది. ఒక్కో గురుకులంలో 80 ఖాళీలు ఉండగా, ఈనెల 15వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు విధించింది. అర్హులైన మైనార్టీ, నాన్ మైనార్టీ విద్యార్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కాగా, ఒక్కపైసా ఖర్చులేకుండా నాణ్యమైన విద్య అందుతుండడంతో ఏటా గురుకులాల్లో ప్రవేశాల కోసం పోటీ పెరుగుతున్నది.

# స్వప్రయోజనాలకు స్వస్తి పలికేదెప్పుడో



సూర్యాపేట కలెక్టరేట్, న్యూస్‌టుడే: పంచాయతీ ట్రాక్టర్లను ప్రజాప్రతినిధులు సొంతానికి వాడుకుంటూ ఇంధన ఖర్చును ప్రభుత్వ ఖాతాలో వేస్తున్నారు. దీంతో ఇటు ప్రభుత్వ నిధులు దుర్వినియోగంతోపాటు అటు ట్రాక్టర్ త్వరగా మరమ్మతులకు గురయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే కొన్ని జిల్లాలో పంచాయతీ ట్రాక్టర్లకు జీపీఎస్ విధానాన్ని అమలులోకి తీసుకొచ్చారు. ప్రతి ట్రాక్టర్‌కు జీపీఎస్‌ను అమర్చి ఎప్పటికప్పుడు దాని వివరాలు తెలుసుకుంటున్నారు. కానీ సూర్యాపేట జిల్లాలో నేటికీ ఈ విధానం అమలులోకి రాకపోవడంతో సొంతానికి పంచాయతీ ట్రాక్టర్ల వినియోగం పెరిగింది. జీపీఎస్ విధానాన్ని అందుబాటులో తీసుకొస్తే పంచాయతీ నిధులపై కొంత భారాన్ని తగ్గించే అవకాశం ఉంటుంది. అధికారులు స్పందించి జీపీఎస్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని కోరుతున్నారు. జిల్లాలో 475 గ్రామ పంచాయతీలకు ట్రాక్టర్లు, ట్యాంకర్లు, ట్రాలీలు ఉన్నాయి. వీటిని కేవలం గ్రామ పంచాయతీ పనులకు మాత్రమే వినియోగించాల్సి ఉంది. గ్రామాలను పరిశుభ్రంగా తీర్చిదిద్దే క్రమంలో చెత్తను సేకరించి డంపింగ్ యార్డుకు తరలించేందుకు ట్రాక్టర్లను కొనుగోలు చేశారు. ప్రతి రోజు చెత్త సేకరణకు, మొక్కలు నీరు పోసేందుకు వీటిని వాడుకోవాల్సి ఉంది. కానీ అందుకు విరుద్ధంగా కొన్ని గ్రామ పంచాయతీల్లో ప్రజాప్రతినిధులు సొంత వ్యవసాయ, తదితర పనులకు వాడుకుంటున్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 50 పంచాయతీల్లో ట్రాక్టర్లను సొంతానికి వినియోగించుకుంటున్నట్లు అధికారుల విచారణలో వెల్లడైంది. కానీ క్షేత్రస్థాయిలో వారిపై చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు. పంచాయతీ ట్రాక్టర్లకు జీపీఎస్ పరికరాలు అమర్చడం ద్వారా పారదర్శకత పెరుగుతుంది. ఇంధనం కోసం ఎన్ని డబ్బులు వెచ్చిస్తున్నారో గ్రామ పౌరులకు తెలుస్తుంది. చెత్త సేకరణ కోసం ఎన్ని కిలో మీటర్లు తిరిగింది. మొక్కలకు నీరు పోయడానికి ఎంత దూరం వెళ్లింది.. వంటి వివరాలు తెలుస్తాయి. పరికరం పొందుపరిచిన డేటా మూడు నెలల వరకు అందుబాటులో ఉంటుంది. ఎవరైనా సొంతానికి వినియోగిస్తే వెంటనే తెలుస్తుంది. గ్రామ సభలో ప్రజలు నిలదీసే అవకాశం ఉంటుంది. అక్రమార్కులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవడానికి వీలుంటుంది.

# ఏజెన్సీలో పంటలే పంటలు


ఉట్నూర్ : ఏజెన్సీలో నీటి ప్రాజెక్టులు తక్కువ. దీనికితోడు బీడు భూములు. సాగునీటి సౌకర్యం సరిగా లేక కేవలం వర్షాధార పంటలే సాగు చేస్తుండేవారు. దిగుబడులు కూడా అంతంతమాత్రంగానే వస్తుండడంతో రైతులు కూడా నష్టపోయిన సందర్భాలు ఉండేవి. అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత వ్యవసాయ రంగం పండుగలా సాగుతున్నది. గత యాసంగిలో కురిసిన భారీ వర్షాలతో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో బావులు, చెరువుల్లోకి పుష్కలంగా నీళ్లు చేరాయి. దీనికితోడూ రైతులకు ఉచితంగా 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేస్తుండడంతో సాగు నీటికి ఇబ్బందిలేకుం డా అయ్యింది. దీంతో గతంలో కంటే ఈ యా సంగిలో పంటల సాగు విస్తీర్ణం పెరిగింది. మండలంలోని దంతన్‌పెల్లి, కొత్తగూడెం, చింగూడ, క ల్లూర్‌గూడ, శ్యాంపూర్, నాగాపూర్, హస్నాపూర్, చాందూరి, పులిమడుగు, సాలేవాడ, ఉమ్రి, కుమ్మరితండా గ్రామాల్లో శనగ, గోధుమ, మక్కజొన్న, జొన్న , వీటితో పాటు ఆకుకూరలు, కూరగాయలు టమాట, వంకాయ, గోబీ తదితర పం టలు పండిస్తున్నారు. వానకాలంలో వేసిన సో యా, పత్తి పంటలు కాలం ముగియగానే వాటిని తొలగించి యాసంగి పంటలు సాగుచేశారు. యాసంగిలో కురిసిన వర్షాలతో భూగర్భ జలాలు పెరిగాయి. దీంతో శ్యాంపూర్, పులిమడుగు, సా కెర, సాలెవాడ, నాగాపూర్, హస్నాపూర్, చాం దూరి, ఉట్నూర్, దంతన్‌పెల్లి తదితర గ్రామాల్లోని బావులు నిండుగా ఉండగా, బోర్లనుంచి పుష్కలంగా నీళ్లు వస్తున్నా యి. దీంతో సాగునీటికి ఇ బ్బంది లేకుండా అయ్యింది. అంతేగాకుండా చెరువుల కింద ఆరుతడి పంటలైన గోధుమ, మక్కజొన్న, జొన్న, శనగ పంటల విస్తీర్ణం పెరిగింది. వీటితో పాటు ఆకుకూరలు, కూరగాయలు కూడా పండిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వం నిరంతర విద్యుత్



సరఫరా చేస్తుండడంతో బోరుబావుల కింద పంటలతో పా టు మక్కజొన్న, జొ న్న, శనిగ, వేరు శనిగ, గోధుమ, కూ రగాయ లు, ఆకుకూరలు తదితర ఆ రుతడి పంటలను సాగు చేస్తున్నా రు. నిరంతర విద్యుత్ సరఫరాతో నాడు బీళ్లుగా ఉన్న భూములు ప్రస్తు తం పచ్చదనంతో కళకళలాడుతున్నా యని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నాకు మూడెకరాల భూమి ఉంది. గతంలో కరెంట్ సమస్య తీవ్రంగా ఉండేది. దీంతో అంతంతమాత్రంగానే సాగు చేసేవాడిని. అయితే తెలంగాణ ప్రభుత్వం వచ్చినంకా 24 గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నది. ఇప్పుడు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా ఆకుకూరలు, కూరగాయల పంటలు పండిస్తున్నాను. గతంలో వర్షాధార పత్తి, సోయా పంటలే పండేవి. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత కరెంట్ కష్టా లు లేవు. దీంతో పాటు బోరు, బావుల్లో సరిపడా నీరు ఉంది. ఇప్పుడు రెండెకరాల్లో సోయాతో పాటు కూరగాయలు పండిస్తున్నాను. సీఎం సకాలంలో విత్తనాలు కొరత లేకుండా అందించడం ఆనందంగా ఉన్నాం.

# అందని రైతుబంధు డబ్బులు

జడ్చర్ల :యూబీఐ, ఆంధ్రా బ్యాంకుల విలీనం తర్వాత ఐఎఫ్ఎస్‌సీ కోడ్‌లు మారటంతో కొన్నిచోట్ల సాంకేతిక సమస్యలు తలెత్తి ఇబ్బందులు పడాల్సి వస్తోంది. జడ్చర్లలో ఇదే జరిగింది. రబీ సాగుకు అందాల్సిన రైతుబంధు సాయం ఖాతాల్లో జమ కాక రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి నెలకొంది. జడ్చర్ల ప్రాంతంలో వందలాది మంది రైతులు రెండు వారాలుగా ఇటు అధికారులు, అటు బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. జడ్చర్లలోని ఆంధ్రా బ్యాంకు శాఖ.. స్థానిక యూనియన్ బ్యాంకు శాఖలో కలిపేశారు. యూనియన్ బ్యాంకు(యూబీఐ)లో ఎక్కువ ఖాతాలు ఉండటంతో రెండు బ్రాంచీలుగా మార్చారు. దీంతో ఇదివరకు ఆంధ్రాబ్యాంకులో ఉన్న రైతుల ఖాతాల ఐఎఫ్ఎస్‌సీ కోడ్ తదితరాలు మారాయి. రైతుబంధు సాయం రైతుల ఖాతాల్లో జమ కావాలంటే వ్యవసాయ శాఖ అధికారులు వారి వివరాలతో ప్రభుత్వానికి ప్రతిపాదించాల్సి ఉంటుంది. కోడ్ మారిన విషయం గుర్తించిక వ్యవసాయ శాఖ అధికారులు పాత వివరాలనే పంపారు. ప్రభుత్వం డిసెంబరు 27 నుంచే రైతుబంధు డబ్బులు అన్నదాతల ఖాతాల్లో జమ చేసినా చాలా మందికి రాలేదు. ఈ బ్యాంకు పరిధిలోని జడ్చర్ల, మిడ్జిల్ మండలాల్లోని కోడ్గల్, అల్వాన్‌పల్లి, నసురుల్లాబాద్, గొల్లపల్లి, కంచనపల్లి, బైరంపల్లి గ్రామాలకు చెందిన సుమారు 2వేల మంది రైతులకు ఒక్కో ఎకరానికి రూ. 5వేల చొప్పున భారీ మొత్తంలో సాయం అందాల్సి ఉంది. ఇందుకు రాష్ట్రస్థాయిలో చర్యలు చేపడితే తప్ప రైతులకు రైతుబంధు సాయం అందని పరిస్థితి నెలకొంది. యూబీఐ జడ్చర్ల శాఖ మేనేజర్ ఈశ్వర్‌ను 'న్యూస్‌టుడే' సంప్రదించగా తమ శాఖ కోడ్ మారిన విషయం అందరికీ చెప్పామని, వ్యవసాయ శాఖ అధికారులు పాత కోడ్‌తో ప్రతిపాదనలు పంపించడంతో రైతుల ఖాతాల్లో డబ్బులు పడలేదని తెలిపారు.




పొరపాటును వ్యవసాయ శాఖనే సరిచేయాల్సి ఉంటుందన్నారు. జడ్చర్ల మండల వ్యవసాధికారి గోపీనాథ్‌ను వివరణ కోరగా కోడ్ మారిన విషయం తెలియదని, రైతులు డబ్బులు రాలేదని చెప్పటంతో సమస్య తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. రైతుల ఖాతాల్లో జమ కాకుండా తిరిగి వెళ్లిన డబ్బులు మళ్లీ రావాలంటే వ్యవసాయ శాఖ కమిషనరేట్ స్థాయిలో నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి రాష్ట్ర ఉన్నతాధికారులతో మాట్లాడారని, త్వరలో డబ్బులు వస్తాయని పేర్కొన్నారు. ఈసారి సాగుకు అప్పు చేయాల్సిందే.. : అధికారుల పొరపాటు వల్ల నాకు నాలుగు ఎకరాలకు రావాల్సిన రైతుబంధు డబ్బులు రూ. 20వేలు అందలేదు. అధికారుల వద్దకు వెళ్లి పరిస్థితిని వివరించాం. సరిచేశామని చెబుతున్నా డబ్బులు ఖాతాల్లో ఎప్పుడు పడతాయో తెలియదు. ఈసారి పంటల సాగుకు అప్పులు చేయాల్సిందే. అధికారులు చెప్పాలి కదా? : బ్యాంకు ఐఎఫ్ఎస్‌సీ కోడ్ మారిందని రైతులకు తెలియదు కదా.. ఈ విషయం బ్యాంకు అధికారులు, వ్యవసాయాధికారులే చెప్పాలి. రోజూ వందలాది మంది రైతుబంధు డబ్బులు రాలేదని అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. డబ్బులు రాక నాకు కూడా ఇబ్బంది అవుతోంది.

# మొదటి ప్యాకేజీ కోసం రెండోది ఆపేశారు..?

## పులివెందుల హైవే టెండర్లలో అంతా రహస్యమే!

అమరావతి: ఏదైనా రహదారి పనుల్లో ఓ ప్యాకేజీలో సమస్య ఉంటే.. తర్వాత ప్యాకేజీని యథావిధిగా కొనసాగిస్తారు. వైయస్‌ఆర్ జిల్లాలోని పులివెందుల మీదుగా వెళ్లే ఓ హైవే విషయంలో మొదటి ప్యాకేజీ పనులను అధికార పార్టీనేతలు ఎక్కువ అంచనాలతో దక్కించుకోవాలని చూశారనే ఫిర్యాదులపై విచారణ సాగుతోంది. తర్వాత ప్యాకేజీలో ఫిర్యాదులు లేకపోయినా దాన్ని తెరవకుండా కాలయాపన చేయడం గుత్తేదారుల్లో చర్చనీయాంశమైంది. మొదటి ప్యాకేజీ టెండరు దక్కించుకోవాలనుకుంటున్న అధికార పార్టీ నేతలకు మేలు చేసేందుకే రెండో ప్యాకేజీ తెరవడంలేదనే విమర్శలొస్తున్నాయి. వైయస్‌ఆర్ జిల్లాలోని ముద్దనూరు నుంచి పులివెందుల, బి.కొత్తపల్లి, శ్రీసత్యసాయి జిల్లాలోని గోరంట్ల మీదుగా హిందూపురం వరకు జాతీయ రహదారి 716-జిని 4 వరుసలుగా విస్తరిస్తున్నారు. ముద్దనూరు నుంచి పులివెందుల మీదుగా బి.కొత్తపల్లి వరకు 56 కి.మీ. విస్తరణకు రూ.891.44 కోట్ల అంచనా వ్యయంతో మొదటి ప్యాకేజీగా, బి.కొత్తపల్లి-గోరంట్ల మధ్య 54 కి.మీ. విస్తరణకు రూ.650.59 కోట్ల అంచనా వ్యయంతో రెండో ప్యాకేజీగా టెండర్లు పిలిచారు. మొదటి ప్యాకేజీలో రూ.200 కోట్లు అదనంగా అంచనాలు పెంచారని, ఇతరులను బిడ్లు వేయకుండా ఒత్తిళ్లు చేశారని రహదారి రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ(మోర్త్)కు ఫిర్యాదులందాయి.




దీంతో 3 నెలలుగా బిడ్లు తెరవకుండా, మోర్త్ విజిలెన్స్ విభాగం విచారణ జరుపుతోంది. ఇందులో 7 సంస్థలు అర్హతలు సాధించినట్లు ప్రకటించారు. సాంకేతిక బిడ్లుతెరిచినఒకటి, రెండు వారాల్లోనే ధరల బిడ్లు తెరిచి, అంచనా కంటే తక్కువ మొత్తానికి కోట్‌చేసిన గుత్తేదారు సంస్థకు పనులు అప్పగిస్తారు. కానీ 3 నెలలుగా రెండో ప్యాకేజీ ధరల బిడ్లు తెరవడంలేదు. ఎప్పుడు తెరుస్తారనే సమాచారాన్ని కూడా గుత్తేదారు సంస్థలకు తెలపడంలేదు. పులివెందుల మీదుగా వెళ్లే మొదటి ప్యాకేజీపై అక్కడి అధికార పార్టీ ప్రజాప్రతినిధి, పక్క జిల్లాకు చెందిన మరో ప్రజాప్రతినిధి కలిసి కన్నేశారు. దీని అంచనాలు పెంచేలా చూశారని, బిడ్లు దాఖలయ్యే సమయంలో అర్హత ఉన్న సంస్థలకు ఫోన్లు చేసి టెండర్లు వేయొద్దని ఒత్తిళ్లు చేశారని ఆరోపణలు వచ్చాయి.

# నా నియోజకవర్గంలో కలగజేసుకుంటే సహించను

## - వైకాపా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్

మైలవరం: మంత్రి జోగి రమేశ్ తీరుతోనే మైలవరం నియోజకవర్గ వైకాపాలో సమస్యలు వచ్చాయని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ ఆరోపించారు. ఇకపై అలాంటి పరిస్థితి ఉండదని.. ఈ విషయంలో సీఎం జగన్ స్పష్టత ఇచ్చారని చెప్పారు. శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను ఎవరి నియోజకవర్గంలోనూ జోక్యం చేసుకోనని.. తన నియోజకవర్గంలో ఎవరైనా కలగజేసుకుంటే మాత్రం సహించేది లేదని తేల్చిచెప్పారు. విభేదాలకు సంబంధించిన విషయాలు తన వరకు రాకముందే 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిలిపేయడం సరికాదని.. ఇకపై ఆ పనిచేసుకుంటూ ముందుకెళ్లాలని జగన్ తనకు సూచించారని కృష్ణప్రసాద్ తెలిపారు. గతంలో ముగ్గురు మంత్రులతో పనిచేస్తే ఎప్పుడూ వారితో విభేదాలు రాలేదని.. తన నియోజకవర్గంలో జోగి రమేశ్ వేలు పెట్టడంతోనే సమస్య వచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు. మైలవరం నియోజకవర్గానికి సంబంధించి అధికార పార్టీ ఎమ్మెల్యే, మంత్రి మధ్య నెలకొన్న వివాదాల వ్యవహారం ముఖ్యమంత్రి జగన్ వద్దకు చేరిన విషయం తెలిసిందే. వసంత కృష్ణ ప్రసాద్, జోగి రమేశ్ మధ్య గత కొంతకాలంగా ఉన్న విభేదాలు సామాజిక మాధ్యమాల్లో పరస్పరం వ్యతిరేకంగా ప్రచారం చేయించుకునే వరకూ వెళ్లింది. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌ని ముఖ్యమంత్రి పిలిపించుకుని మాట్లాడారు. వారి మధ్య సుమారు అరగంట పాటు జరిగిన సమావేశంలో మైలవరంలో జరుగుతున్న వ్యవహారాలపై అంశాలవారీగా చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ సందర్భంగా



జోగిరమేశ్‌పై వసంత కృష్ణ ప్రసాద్ ఫిర్యాదు చేసినట్లు సమాచారం. 'నేనుగా ఎప్పుడూ ఎవరినీ ఏమీ అనను. ఇప్పుడు ఈ అనుభవాలతో రాజకీయాలపై ఆసక్తి చచ్చిపోయింది' అని ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్‌ఆవేదన వ్యక్తం చేయగా..సీఎం స్పందిస్తూ..'అదేం ఉండదు. .నియోజకవర్గంపై ఫోకస్ చెయ్, "గడప గడపకు" కార్యక్రమం మొదలు పెట్టు,నియోజకవర్గం లో ఏమైనా ఇబ్బంది ఉంటే ధనుంజయరెడ్డి (ముఖ్య మంత్రి కార్యదర్శి)కి చెప్పు..అతను సమన్వయం చేస్తాడు..రాజకీయాల్లో నాతో రాబోయే 25, 30 ఏళ్లు ఉంటావు' అని హామీ ఇచ్చినట్లు చెబుతున్నారు. 'ఒకరి నియోజకవర్గంలో మరొకరు వేలు పెట్టకుండా సరిచేద్దాం' అని సీఎం హామీ ఇచ్చారని తెలిసింది.

# మురుగునీటి సమస్యకు పరిష్కారం

తిరుపతి :నగరంలోని అలిపిరి, శివజ్యోతినగర్, ఎర్రమిట్ట తదితర ప్రాంతాల నుంచి ఉత్పత్తి అయ్యే మురుగునీరు ప్రస్తుతం వినాయకసాగర్‌లో కలుస్తూ మురుగునీటి కుంటగా మార్చింది. స్మార్‌సిటీ ప్రాజెక్టుల్లో భాగంగా వినాయకసాగర్‌ను ఆధునికీకరిస్తున్న నేపథ్యంలో మురుగునీటి సమస్యను పరిష్కరించేందుకు సాగర్ ఎగువభాగంలో రూ.10 కోట్లతో 5 ఎం.ఎల్.డి సామర్థ్యంగల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించి జనవరి తొలివారంలో ప్రారంభానికి సిద్ధమవుతున్నారు. పభుత్వ రంగ సంస్థ నీర్ (నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ ఇంజినీరింగ్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్) రూపొందించిన పైట్కథారిడ్ పరిజ్ఞానంతో దేశంలో తొలి 5 ఎం.ఎల్.డిల మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని తిరుపతిలో ఏర్పాటు చేశారు. ఇప్పటికే దిల్లీలో 3 ఎం.ఎల్.డి నిర్వహణ సామర్థ్య గల ప్లాంట్‌ను విజయవంతంగా ఏర్పాటు చేసిన నీర్..తిరుపతిలో 5ఎం.ఎల్.డి సామర్థ్యం గల ప్లాంట్‌ను ఏర్పాటు చేయడం విశేషం. ప్రస్తుతం వినాయకసాగర్‌కు 3 ఎంఎల్‌డీ మురుగునీరు మాత్రమే గ్రావిటీ ద్వారా వస్తోంది. 2030 నాటి అవసరాల దృష్ట్యా రూ.10 కోట్ల స్మార్ట్‌సిటీ నిధులతో 50 లక్షల లీటర్లు సామర్థ్యం గల ప్లాంట్‌ను నిర్మించారు. వినాయకసాగర్‌ను అభివృద్ధి చేస్తున్న నేపథ్యంలో శుద్ధిచేసిన నీటి ద్వారా పర్యాటక కేంద్రంగా మార్చేందు



కు నగరపాలిక ఎస్ఈ మోహన్, ఎంఈ చంద్రశేఖర్, డీఈ విజయ్‌కుమార్ రెడ్డి పర్యవేక్షణలో నీర్ ఇంజినీర్ రామ్మోహన్ పరిజ్ఞానాన్ని అమలులోకి తెచ్చి ప్రయోగాత్మకంగా పరిశీలించి ఫలితాలు రావడంతో ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేశారు. సంప్రదాయ విధానంలో మురుగునీటి నిర్వహణ చెరువులు, నిల్వలు తదితర సహజ విధానంలో నిర్వహిస్తుండగా పైథారిడ్ పరిజ్ఞానంతో మురుగునీరు బయటకు కనిపించకుండా శుద్ధి చేసి వివిధ అవసరాలకు వినియోగించుకునేలా చేస్తారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**